భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : నగరంలోని ప్రధాన చర్చిల్లో గుడ్‌ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. మానవాళి పాప పరిహారం కోసం సిలువపై ప్రాణ త్యాగం చేసిన జీసస్‌ను స్మరిస్తూ శుక్రవారం క్రైస్తవులు గుడ్ ఫ్రైడేను జరుపుకొన్నారు. నగరంలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.సిలువపై నుంచి యేసుక్రీస్తు విశ్వమానవాళికి ప్రేమ సందేశాన్ని అందించిన ఘట్టాలకు సంబంధించిన ప్రదర్శనలు భక్తుల హృదయాలపై చెరగని ముద్ర వేశాయి.

హైదరాబాద్ వార్త



వేసవిలో 'విద్యుత్'తో జరభద్రం!

-గోదాములు ఇండ్లలో జాగ్రత్తలు తప్పనిసరి

-అదనపు లోడ్ పడకుండా ఏర్పాట్లు

-షార్ట్ సర్క్యూట్ నివారణకు ముందస్తు చర్యలు

-రెండేళ్లకోసారి విద్యుత్ తీగల తనిఖీ తప్పనిసరి

హైదరాబాద్, ఏప్రిల్ 3 ,ప్రభాతవార్త:

ఎండలు మండుతున్నాయ్.. ప్రతిఇంట్లో కూలర్లు, ఏసీల వాడకం ప్రారంభమైంది. తక్కువ ధరలకే మార్కెట్‌లో లభిస్తున్న ఏసీలు,కూలర్లు, ప్రిజ్‌లను వాడేందుకు ప్రజలు ఆసక్తి చూపుతుంటారు. ధర తక్కువగా ఉన్న విద్యుత్ పరికరాల వాడకంతో షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశాలున్నాయని హెచ్చరిస్తున్నారు ఎలక్ట్రికల్ నిపుణులు. వేసవికాలంలో షార్ట్ సర్క్యూట్స్ విద్యుత్ ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయి. మండుతున్న ఎండలకు మంటలు చెలరేగే అవకాశాలు ఎక్కువేనని, కాస్త జాగ్రత్తలు తీసుకుంటే విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసుకోవచ్చునని విద్యుత్‌శాఖ తనిఖీ అధికారులు తెలుపుతున్నారు.ఎండకాలంలో గోదాములు, ఆఫీసులు,ఇళ్లలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వలు జాగ్రత్తలు తీసుకోల్సిందేనని పేర్కొంటున్నారు.ముఖ్యంగా వాణిజ్యకే ంద్రాలు, దుకాణాలు,బహుళ అంతస్తులు, గోదాముల్లో జరుగుతుంటాయని మాల్స్,దుకాణాలు మూసివేసేముందు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేయాలని సూచిస్తున్నారు. ఏటా ఇళ్లు, కార్యాలయాల్లో విద్యుత్ వైరింగ్ సిస్టమ్ లైసెన్స్ తీసుకున్న టెక్నిషియన్లతో తనిఖీ చేయించుకుంటే ప్రమాదాలు నివారించవచ్చునని తెలుపుతున్నారు. చాలా వరకు ఏళ్ల తరబడి విద్యుత్ తీగలు మార్చకుండా, స్విచ్ బాక్స్‌లు పాతవే వాడుతుంటంతో షార్ట్‌సర్క్యూట్ జరిగే ప్రమాదాలున్నాయని అధికారులు తెలుపుతున్నారు.

వైరింగ్‌లో జాగ్రత్తలు..

విద్యుత్ వైరింగ్ చేయించేటప్పుడు పూర్తిగా ఐఎస్ఐ ప్రమాణాల సామాగ్రినే ఉపయోగించాలి. ఏవస్తువు వాడేందుకు ఎంత విద్యుత్ అవసరపడుతుందో తెలుసుకుని అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహరణకు 10 యాంప్స్ విద్యుత్ వినియోగించే చోట 20యాంప్స్ విద్యుత్ బారం పడే పరికరాలు ఉపయోగిస్తే తీగలు కాలిపోయే అవకాశం ఉంది. ఇళ్లలో, ఆఫీసుల్లో అవసరమున్న మేరకు తగిన తోడ్ ఉన్న విద్యుత్ తీగలు ఉపయోగించాలి. నాసిరకం పరికరాలు వాడటం వల్ల విద్యుత్ వృధా అవుతుందని గుర్తించాలి. ఇన్సులేషన్ పటిష్టంగా ఉండేలా చూసుకోవాలి. ప్రతిఇంట్లో చిన్న వాణిజ్య భవనాల్లో న్యూట్రల్ పరికరాల కోసం సరిపడితంత ఎర్త్ ఎలక్ట్రోడ్ ఏర్పాటు చేసుకోవాలి. భూమిలోని తేమ,ఉష్ణోగ్రతపై ఎర్తింగ్ సిస్టమ్ ఆదారపడుతోంది. ఎండాకాంలో రక్షణ పరికరాలు సరిగ్గా పనిచేయాలంటే ఎర్తింగ్‌ను సరైన పద్ధతిలో ఉంచేందుకు నీరు దొడ్డు ఉప్పు ఉపయోగించాలి. గృహాలు,కార్యాలయాల్లో విద్యుత్ వాడేందుకు పిన్నులు,ప్లగ్‌లు,సాకేట్లను మాత్రమే ఉపయోగించాలి. ఒకే స్విచ్‌బోర్డ్‌కు ఎక్కువ ప్లగ్‌లు ఉపయోగించడంతో లోడ్ పెరుగుతుంది. ఇళ్లలో కొత్తగా విద్యుత్ ఉపకరణాలు పెట్టేందుకు అవసరమైన కనెక్టడ్ లోడ్ ఉందో లేదో చూసుకోవాలి. అందుకు తగినట్లు వైరింగ్ ఏర్పాటు తర్వాతే ఏసీలు,వాటర్స్‌హీటర్స్, మైక్రో ఓవెన్ ఇతర ఎలక్ట్రిల్ వస్తువులు ఉపయోగించాలి.

లోడ్‌కు తగ్గట్టు విద్యుత్‌వాడకం ఉండాలి..

-విద్యుత్ కనెక్షన్ ఉన్నపోట లోడ్ అనుమతి వరకే వినియోగించాలి. పాత విద్యుత్ తీగలున్నా లోడ్ పెరిగితే విద్యుత్ ప్రమాదాలకు ప్రమాదం ఉంటుంది.

-విద్యుత్ వైర్లు ఎండలో లేకుండా చూసుకోవాలి. ఎండ వేడికి తీగలపై ఉన్నరబ్బర్ మెత్తబడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.

-గృహాలు ఆఫీసుల్లో విద్యుత్ పనులు లైసెన్స్ కలిగిన కాంట్రాక్టర్‌తో చేయించుకోవాలి. తరుచూ తనిఖీలు నిర్వహిస్తుండాలి.

-ఎర్తింగ్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. ఏదైనా షార్ట్‌సర్క్యూట్ జరిగితే ఎర్తింగ్ ఉండటం వల్ల ఎంసీపీ ట్రిప్ అవుతుంది.

-విద్యుత్ వైరింగ్‌ను 4.చ.మిల్లీ మీటర్ మందం కలిగిన తీగలు,విద్యుత్ స్విచ్ బాక్స్‌లు మాత్రమే వినియోగించుకోవాలి.

-అతుకులు లేని విద్యుత్‌తీగలు వాడాలి. అతుకులు గల విద్యుత్‌తీగలు వాడితే విద్యుత్ సరఫరాలో భారం పెరిగినప్పుడు స్పార్స్ వచ్చి విద్యుత్ ప్రమాదాలకు కారణమవుతాయి.

ప్రజారోగ్యం మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

-నాలాల విస్తరణ పనులు వేగవంతం చేయాలి

-పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలి

-ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మల్కాజ్‌గిరి నగరపాలక సంస్థ(ఎంఎంసి) పరిధిలో ప్రజారోగ్యం మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి కేంద్రికరించామని ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని,నాళాల విస్తరణ పనులు వేగవంతం చేయాలి ఆదేశించినట్లు తెలిపారు.99 రోజుల కార్యాచరణ - ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 29వ రోజు శుక్రవారం మల్కాజ్‌గిరి,బ్యాంక్ కాలనీ ప్రాంతంలో ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుధ్యం, కొనసాగుతున్న మౌలిక సదుపాయాల పనులు, ప్రజా భద్రతపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. కాలనీ పరిసరాల్లో శుభ్రత ను మెరుగుపరచడం, ప్రజలకు సురక్షిత వాతావరణాన్ని కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. పేరుకపోయిన చెత్తను తక్షణమే తొలగించి పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. ఆ ప్రాంతంలో కొనసాగుతున్న నాళా విస్తరణ పనులను పరిశీలించారు. కాలనీ అంతర్గత రహదారుల ను ప్రభావితం చేస్తున్న అక్రమ ఆక్రమణలను తొలగించాలని స్పష్టం చేశారు. ఇళ్ల ముందుభాగంలో సరైన ర్యాంప్ ఏర్పాటు చేసుకోవాలని ప్రజల రవాణా ఇబ్బందులు కలిగితే చర్యలు తప్పవన్నారు. అద్దంకులు లేని రహదారులు, మెరుగైన డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా సౌకర్యవంతమైన ప్రయాణం, పరిశుభ్రతను పెంపొందించాల్సిన అవసరాన్ని కమిషనర్ ప్రస్తావించారు. వెక్టర్ నియంత్రణ, పారిశుధ్యం మరియు మౌలిక వసతుల నిర్వహణలో ఎలాంటి నిరక్ష్యాన్నికి తావు లేకుండా, ముందస్తు చర్యలు తీసుకోవాలని,క్రమమైన పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనులు చేపట్టి, వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు.

దోమల నివారణపై స్ప్రేయింగ్ వరికరాలను పరిశీలిస్తూ సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

దోమల నివారణకు తగిన చర్యలు...

పారిశుద్య చర్యలతో దోమలను ఆరికట్టవచ్చని, దోమల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఎంసి కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఉత్తమ్ నగర్, సఫిల్‌గూడ, మల్కాజిగిరి ప్రాంతాల్లో శుక్రవారం రోజున కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి గారు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు,లార్వా పెరుగుదలను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలను కమీషనర్ సమీక్షించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అలాగే దోమల నివారణకు లార్వాసైడ్ వినియోగాన్ని పెంచాలని సూచించారు. స్ప్రేయింగ్ పరికరాలు మరియు ఫీల్డ్ కార్యకలాపాలను విస్తరించాలని ఆదేశించారు. దోమలను నివారించేందుకు పారిశుధ్య చర్యలను బలోపేతం చేయడంతో పాటు ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వెక్టర్ నియంత్రణ చర్యల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, క్రమంగా పర్యవేక్షణ నిర్వహించాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, వేగవంతమైన స్పందనతో పనులను పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు.

టౌన్‌ప్లానింగ్ ఆదాయం రూ.1,172.08 కోట్లు

-2025-26లో 17,957నిర్మాణాలకు అనుమతులు

-సిఎంసి రూ.538.09 కోట్లు, జిహెచ్‌ఎంసి 436.47కోట్లు

-ఎంఎంసీ రూ.198.24 కోట్లు ఆదాయం

-గతేడాదితో పోలిస్తే 33.64కోట్లు పెరుగుదల

-అనుమతులు, అక్యూపెన్సీ సర్టిఫికేట్ అన్నీ బిల్డ్‌నౌ పోర్టల్‌లోనే

హైదరాబాద్, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:

మహానగరంలోని సుమారు కోటిన్నర మంది జనాభాకు ముఖ్యమైన సేవలందించే గ్రేటర్‌లో ప్రభుత్వం క్యూర్‌గా ఏర్పాటు చేసి మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే..ఈనేపథయంలో భవన నిర్మాణాల అనుమతులు, నిర్మాణాలు పూర్తయిన భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీకి సంబంధించిన ఛార్జీలతో టౌన్ ప్లానింగ్ ఆదాయం రోజురోజుకు పెరుగుతుంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్ బాగా ఉండటంతో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కూడా నగరంలో ముఖ్య కార్యాలయాలు, క్యాంపస్‌లను నిర్మించుకుంటున్నందున క్రమంగా భవన నిర్మాణ కార్యకలాపాలు పెరుగుతున్నాయి. దీంతో వాటికి నిర్మాణ అనుమతులను జారీచేస్తూ వేలాది కోట్ల రెవెన్యూను సమకూర్చుకుంటుంది. తాజాగా 2025-26 సంవత్సరానికి క్యూర్ పరిధిలో 1,172.08 కోట్లు ఆదాయం రాగా అందులో సిఎంసి రూ.538.09 కోట్లు, జిహెచ్‌ఎంసి 436.47కోట్లు, ఎంఎంసి రూ.198.24 కోట్లు ఆదాయం సమకూరింది. గత ఏడాది రూ.1,138.44 కోట్లతో పోలిస్తే ఈఏడాది ఆదాయం 33.64కోట్లు పెరిగింది. బిల్డింగ్ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు, లేఅవుట్ అనుమతులను అన్ని బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా ప్రాసెస్ చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసి తెలిపింది. ఇందులో అప్లికేషన్లు ఇన్‌స్టంట్ రిజిస్ట్రేషన్, అప్రూవల్, సింగిల్ విండో విధానాల్లో పరిశీలించి అనుమతులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 17, 957 అనుమతులు ఇవ్వగా నిర్మాణ అనుమతులు 12,014 ఇన్‌స్టంట్ అప్రూవల్, 2,515 సింగిల్ విండో, 972 ఇన్‌స్టంట్ రిజిస్ట్రేషన్ కింద జారీ అయ్యాయి. అదనంగా 29 లేఅవుట్ అనుమతులు మంజూరు చేశారు. బిల్డ్‌న్ పోర్టల్ ద్వారా అనుమతుల ప్రక్రియ వేగవంతం, పారదర్శకత పెరిగినట్లు అధికారులు తెలిపారు.

ఆరోగ్య భారత్ లక్ష్యం : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

చిక్కడపల్లి ఏప్రిల్ 3,ప్రభాతవార్త : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు నిచ్చిన ఖిఫిట్ ఇండియాఖి స్ఫూర్తితో నగరంలోని వివిధ అసెంబ్లీ నియోజక వర్గ వ్యాప్తంగా అత్యాధునిక సౌకర్యాల ను కల్పిస్తున్నామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లో సిద్ధంశెట్టి అపార్ట్‌మెంట్ , జనప్రియ అపార్ట్‌మెంట్లలో స్థానిక నివాసితుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లను రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మ ణ్, స్థానిక డివిజన్ మాజీ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. సామాన్య ప్రజలు, వృద్ధులు మరియు మహిళలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ వ్యాయామశాలలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా అపార్ట్‌మెంట్‌లలో నివసించే వారు శారీరక దృఢత్వంపై దృష్టి సారించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. డాక్టర్ కె. లక్ష్మ ణ్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ముఖ్యంగా యువత మరియు వృద్ధుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఓపెన్ జిమ్‌లను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు జి.భారత్ గౌడ్, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్, బీజేపీ ఓబీసీ విభాగం జాతీయ కార్యవర్గసభ్యుడు పూసా రాజు, బీజేవైఎం మహంకాళి జిల్లా అధ్యక్షుడు మద్దూరి శివాజీ, బీజేపీ నేతలు నవీన్ కుమార్, రత్న సాయిచంద్, శ్రీకాంత్, అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మ ణ్, స్థానిక మాజీ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తో కలిసి ఓపెన్ జిమ్‌లను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

జల్సాల కోసం తల్లి, సోదరి ఆభరణాలే దొంగతనం

ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన కాంచన్‌బాగ్ పోలీసులు

సైదాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: జల్సాలకు అలవాటు పడిన ఒక యువకుడు తమ ఇంట్లోనే బంగారు ఆభరణాలు దొంగతనం చేసిన సంఘటన కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చాంద్రాయణగుట్ట ఎసిపి ఎ.సుధాకర్ శుక్రవారం కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ వై.కమల్ కుమార్, డిఎస్ఐ కె.రాజుతో కలిసి దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.... హఫీజ్ బాబానగర్‌లో నివాసముంటున్న మహ్మద్ రహమత్ షరీఫ్(56) జనవరి 17వ తేదీన తన భార్య, కుమార్తెకు చెందిన 3 బంగారు నక్లెస్‌లు, రెండు బంగారు గొలుసులు ఇంట్లో ఉన్న బీరువాలో పెట్టాడు. అనంతరం 29వ తేదీన తిరిగి బీరువా తెరచి చూడగా బంగారు ఆభర ణాలు కనిపించలేదు. దీంతో కాంచన్‌బాగ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోలీసుల దర్యాప్తులో రహమత్ షరీఫ్ కుమారుడే బంగారు ఆభరణాలు దొంగతనం చేసినట్లుగా తేలింది. జల్సాలకు అలవాటు పడిన రహమత్ షరీఫ్ కుమారుడు మహ్మద్ అద్నాన్ షరీఫ్(19)తమ ఇంట్లో బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలను నాలుగు విడతలుగా కొన్ని కొన్ని దొంగతనం చేశాడు. దొంగతనం చేసిన ఆభరణాలను విక్ర యించడానికి తన స్నేహితులు మహ్మద్ రేహాన్ ఉద్దీన్(25), మహ్మద్ సమీర్(22)లకు అప్ప గించాడు. నిందితుల నుండి మొత్తం 13.7 తులాల బంగారు ఆభరణాలు, నాలుగు సెల్ ఫోన్లు, ఒక వర్నా కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు నిందితులు ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు.

వివరాలు వెల్లడిస్తున్న చాంద్రాయణగుట్ట ఎసిపి సుధాకర్

కేబీఆర్ చుట్టూ ట్రయల్ రన్.. వాహనదారులు చూసుకొని వెళ్లండి

- ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 3, ప్రభాతవార్త:

స్టీల్ ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణ పనులు కారణంగా కేబీఆర్ ఉద్యానవనం చుట్టూ ఉన్న రహదారులపై ఆదివారం(5న) ట్రాఫిక్ పోలీసులు ట్రయల్ రన్ నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే సంయుక్త కమిషనర్(ట్రాఫిక్) జోయల్ డేవిస్, డీసీపీ కాజల్ సింగ్, అదనపు డీసీపీ వేణుగోపాల్‌రెడ్డి, జూబ్లీహిల్స్ జోన్ ఏసీపీ కట్టా హరిప్రసాద్, ఇన్స్ పెక్టర్లు నాగం రవీందర్, సునీల్‌తో కలిసి ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ (హెచ్ సిటి) కార్యక్రమంలో భాగంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరుగుతున్న స్టీల్ ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణ పనుల కారణంగా, ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయబడతాయన్నారు. ట్రయల్ రన్‌లో భాగంగా వాహనదారులు ఈ ప్రత్యామ్నాయ దారులను ఉపయోగించాలని సూచించారు. కేబీఆర్ పార్క్ పరిసర ప్రాంతాల్లోని రహదారులపై ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 వరకు ఒకే దిశ (వన్ వే) ట్రయల్ రన్ అమలు చేయబడుతుందన్నారు. ఇందుకు అనుగుణంగా వాహనదారులు ముందుగానే ప్రయాణ ప్రణాళిక చేసుకుని క్రింది మార్గాలను అనుసరించాలన్నారు.

ఎన్ఎఫ్‌సిఎల్ నుండి వచ్చే ట్రాఫిక్‌కు మార్గదర్శకాలు:

ఎస్ ఎన్ టి, సాగర్ సొసైటీ, కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, రోడ్ నం.36, 45, కేబుల్ బ్రిడ్జ్ వైపు ఎన్టీఆర్ భవన్ వద్ద ఎడమవైపు తిరిగి, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వైపు వెళ్లాలి. అగ్రసేన్ ఐలాండ్ మీదుగా వెళ్లి ఓమేగా హాస్పిటల్ వైపు కొనసాగాలి. అక్కడి నుండి రోడ్ నం.45, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, కేబుల్ బ్రిడ్జ్, ఐకియా వైపు వెళ్లాలి యూసుఫ్‌గూడ, శ్రీనగర్ కాలనీ నుండి వచ్చే ట్రాఫిక్‌కు మార్గదర్శకాలు: (రోడ్ నం.36, 45, జూబ్లీహిల్స్, మాధాపూర్ వైపు) ఇంద్రానగర్ గడ్డ రోడ్ (రోడ్ నం.5) ద్వారా ప్రయాణించాలి. వెంకటగిరి జంక్షన్ వద్ద కుడివైపు తిరగాలి. అక్కడి నుండి రోడ్ నం.10 (డైమండ్ హౌస్ ద్వారా) ఆల్కజార్ వైపు వెళ్లి అక్కడి నుండి రోడ్ నం.36, జూబ్లీహిల్స్, మాదాపూర్ వైపువెళ్లాలి

దారి మళ్లింపుకు సంబంధించిన మ్యాప్‌ను వివరిస్తున్న జోయల్ డేవిస్, చిత్రంలో కాజల్ సింగ్, వేణుగోపాల్‌రెడ్డి, కట్టా హరిప్రసాద్ తదితరులు.

కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్త : సిపి సజ్జనార్ కీలక హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

వేసవి వచ్చిందంటే చాలు, పండ్లలో రారాజైన మామిడి పండ్ల కోసం అందరూ ఎదురుచూస్తుంటారు. అయితే, మార్కెట్లో కంటికి ఇంపుగా కనిపించే ఈ పండ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. కాల్షియం కార్బైడ్ వంటి రసాయనాలతో కృత్రిమంగా పండిస్తున్న మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త అంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రజలకు కీలక సూచనలు చేశారు.కొందరు స్వార్థపరులైన వ్యాపారులు, కేవలం కాసుల కక్కుర్తితో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సహజ సిద్ధంగా కాకుండా, కాల్షియం కార్బైడ్ వంటి ప్రమాదకర రసాయనాలను ఉపయోగించి మామిడి కాయలను పండ్లుగా మారుస్తున్నారని ఆరోపించారు. రోడ్డు పక్కన నిగనిగలాడుతూ, ఒకే రకమైన పసుపు పచ్చ రంగులో ఆకర్షణీయంగా కనిపించే పండ్లను చూసి మోసపోవద్దని సూచించారు.సహజంగా పండిన పండు అన్నిచోట్లా ఒకే రంగులో ఉండదని, కానీ రసాయనాలతో పక్వానికి తెచ్చిన పండు పైన పసుపుగా ఉన్నా లోపల పచ్చిగా, రుచిహీనంగా ఉంటుందని వివరించారు. ఇలాంటి కల్తీ పండ్లను తినడం ప్రాణాంతకం కాగలదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారని సజ్జనార్ తెలిపారు. వీటిని తినడం వల్ల తక్షణమే గొంతు మంట, కడుపులో వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ రసాయనాలు శరీరంలోకి చేరడం వల్ల దీర్ఘకాలంలో నాడీ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు కూడా తలెత్తవచ్చని వివరించారు.ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఇలాంటి కల్తీ వ్యాపారాలపై హైదరాబాద్ పోలీస్ విభాగం ఉక్కుపాదం మోపుతోందని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇప్పటికే హెచ్‌ఫాస్ట్ (హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్) బృందాలు నగరంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండ్ల రూపాన్ని చూసి కాకుండా, సహజత్వాన్ని గమనించి కొనుగోలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అసాధారణ రంగు, రసాయన వాసన, వింత రుచి ఉన్న పండ్లకు దూరంగా ఉండాలన్నారు. ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు గానీ, హెచ్‌ఫాస్ట్ వాట్సాప్ నంబర్ 8712661212కు గానీ ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ కోరారు.

నేడు బేలా చందూలాల్ జిబిపిఎస్ వార్షికోత్సవం

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : పాతబస్తీ ఉప్పుగూడ లలితాబాగ్ జెండా వద్ద గల బేలా చందూలాల్ ప్రభుత్వ బాలుర ప్రాథమిక పాఠశాల (జీబీపీఎస్) వార్షికోత్సవాన్ని ఈనెల 4వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.హరి తెలిపారు. సమీపంలోని లలితాంబ దేవాలయ మైదానంలో జరిగే వార్షికోత్సవానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.రోహిణి, బండ్లగూడ జోన్ ఉప విద్యాశాఖ అధికారి బి.వేంకటేశ్వర్లు, మండల ఉప పర్యవేక్షణాధికారి జి.విశ్వనాథం గుప్త, లలితా బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆజం అలీ షరీఫ్ తదితరులు హాజరైతారన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయని పేర్కొన్నారు.

చతుర్భుజ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు

కేశవగిరిపై గల శ్రీ చతుర్భుజ ఆంజనేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న యువకులు

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : పాతబస్తీ చాంద్రాయణగుట్ట కేశవగిరిపై వెలసిన స్వయంభూః శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానం ఆవరణలో గల శ్రీ చతుర్భుజ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జన్మదినోత్సవాలు భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఆలయ అర్చకులు కంజర్ల ప్రతాపాచార్యులచే అంజనీపుత్రునికి అభిషేకం, సింధూర, ఆకుపూజలు జరిగాయి. సమీప బస్తీల భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. హనుమాన్ చాలీసా పఠించారు. అర్చకస్వాములు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గత 23 ఏళ్ళుగా చతుర్భుజ ఆంజనేయస్వామికి సేవలు చేస్తున్న జంపుల రంజిత్ కుమార్, రవి రాహుల్, యాదగిరి ఆధ్వర్యంలో శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం ధ్వజస్తంభం వద్ద ఏర్పాటు చేసిన 20 అడుగుల శ్రీరాముడు, ఆంజనేయ స్వామిలతో కూడిన బ్యానర్ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి : సున్నం రాజ్‌మోహన్

అధికారులతో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్

పురానాపూల్,ఏప్రిల్ 3ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు గాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని మజ్లీస్ మాజీ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ అన్నారు. డివిజన్‌లోని తన కార్యాలయంలో వాటర్‌వర్క్స్,జిహెచ్ఎంసి అధికారులతో సమావేశం నిర్వహించారు.డివిజన్ అభివృద్ధి కోసం దాదాపు 20 సంవత్సరాలుగా కృషి చేస్తున్నట్లు వివరించారు.ముఖ్యంగా హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు,మజ్లీస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ,చార్మినార్ నియోజకవర్గం మజ్లీస్ శాసనసభ్యులు జుల్ఫకర్ అలీ సహకారంతో డివిజన్‌లో మంచినీటి,మురుగునీటి పైపులైన్లతో పాటు విద్యుత్‌దీపాలు,రోడ్లు మరమ్మత్తులు చేయించడం జరుగుతుందన్నారు.ప్రజా సమస్యల పరిష్కరించేందుకుగాను ప్రజలకు తన కార్యాలయంలో అందు బాటులో ఉంటాన్నారు.ఈ కార్యక్రమంలో మజ్లీస్ నాయకులు శ్రీనివాస్,మహిముద్‌ఖాద్రీ,అభిషేక్ సక్సేనా తదితరులు పాల్గొన్నారు.

5న 'మహా శతావధాన్' ప్రదర్శన

సమావేశంలో పాల్గొన్న జైన్ మునులు నమీ చంద్రసాగర్, నేమీ చంద్రసాగర్

సైఫాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరానికి చెందిన యువ జైన్ సాధువులు తమ జ్ఞాపక శక్తితో ప్రపంచాన్ని అబ్బురపరిచే అవకాశం ఈ నెల 5వ తేదీన బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళ్యాణమండపంలో వచ్చింది. ఏకంగా 200 ప్రశ్నలకు తడుముకోకుండా సమాధానాలు చెప్పగల సామర్థ్యత వారికి ఉంది. ఈ యువ జైన్ మునులచే అద్భుతమైన 'మహా శతావధాన్' ప్రదర్శన జైన్ ఇంటర్‌నేషనల్ విద్యాపీఠ్ ఆధ్వర్యంలో జరుగుతుంది. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విద్యా పీఠ్ ట్రస్టీ మోగేష్‌గాంధీ మాట్లాడుతూ లోక కళ్యాణం, యువతకు ప్రేరణ కలిగించేందుకు ఏర్పాటు చేసిన ఈ మహా శతావధాన్ 5వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువతీ యువకులతోపాటు అధ్యాత్మిక వేత్తలు, పండితులు, వ్యాపారవేత్తలు, వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, సమాజంలోని అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటారని వివరించారు. అవధానంలో ప్రావీణ్యం సంపాదించిన యువ జైన్ మునులు నమీచంద్రసాగర్, నేమి చంద్రసాగర్‌లు ఈ మహా శతావధానల్‌లో పాల్గొంటారనన్నారు. ఈ సమావేశంలో విద్యాపీఠ్ ప్రతినిధులు ఆకాష్ గురూజీ, అక్షత్ జైన్, రిషబ్, అక్షిత్, ఆర్యన్ జైన్, ప్రానం తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి పత్రాలు అందజేత



లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

అడ్డగుట్ట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దని, ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఇరువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 3.50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది ఆర్థిక సమస్యలు, పేదరికం కారణంగా చాలా ఖరీదైన వైద్యాన్ని చేయించలేకపోతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం పొంది మెరుగైన వైద్యం చేయించాలని కోరారు. రాంగోపాల్ పేట డివిజన్ చుట్టాల బస్తీ కి చెందిన మహేష్ కుమార్ కు 2 లక్షల రూపాయలు, బేగంపేట డివిజన్ ఓల్డ్ కస్టమ్ బస్తీకి చెందిన గౌస్ ఖాన్ కు 1.50 లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శ్రీహరిలు పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి.. గుదిబండి వెంకటరెడ్డి

త్యాగరాయగనసభ లో కళా విపంచి, జి.వి.ఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ అధినేత వి.వి.రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో పురస్కారాలు ప్రధానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి ఏప్రిల్ 3 (ప్రభాతవార్త) : తెలుగు సాంస్కృతిక రంగానికి గుదిబండి వెంకటరెడ్డి అందించిన సేవలు మరువలేనివని, ఆయన నిరంతరం కళల కోసమే తపించిన సాంస్కృతిక కృషీవలుడు అని పలువురు ప్రముఖులు కొనియాడారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై కళా విపంచి, జి.వి.ఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ అధినేత వి.వి.రాఘవ రెడ్డి, రామరాజు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వెంకటరెడ్డి 85వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరాధన కల్చరల్ అసోసియేషన్ స్థాపక అధ్యక్షుడు లోకం కృష్ణయ్యకు"జి.వి.ఆర్ స్మారక నగదు పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ ప్రెస్ అకాడమీ మాజీ అధ్యక్షుడు విజయబాబు పురస్కారాన్ని అందజేస్తూ.. కృష్ణయ్య, వెంకటరెడ్డి ద్వయం తెలుగు రాష్ట్రాల్లో కళా వికాసానికి చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. రసమయి సంస్థ అధినేత డాక్టర్ రాము మాట్లాడుతూ వెంకటరెడ్డిని ఒక క్రమశిక్షణ కలిగిన"సాంస్కృతిక సైనికుడుగా అభివర్ణించారు. సభకు అధ్యక్షత వహించిన యువ కళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ.. అవార్డు గ్రహీత కృష్ణయ్య స్నేహశీలి అని, అందరినీ కలుపుకుని పోయే తత్వమే ఆయనను ఈ స్థాయికి చేర్చిందని ప్రశంసించారు.వేదికపై వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజు, కిన్నెర సంస్థ స్థాపక కార్యదర్శి రఘురాం, సత్కాలా భారతి సత్యనారాయణ, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం, సాహితీ కిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు, కళా పత్రిక సంపాదకులు మహ్మద్ రఫీ, రామరాజు శ్రీనివాసరావు, అభినందన భవాని తదితరులు వెంకటరెడ్డితో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. రాఘవరెడ్డి, పెదూరి వెంకటదాసు కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చూశారు.

విజయబాబు వ్యాఖ్యలపై విస్మయం:

కాగా, ఇదే వేదికపై విజయబాబు మాట్లాడుతూ.. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన కళారత్న ఉగాది పురస్కారాలపై చేసిన విమర్శలు చర్చనీయాంశమయ్యాయి. సంబంధం లేని చోట కుల ప్రస్తావన తీసుకురావడం పట్ల సభకు హాజరైన కళాకారులు, ప్రేక్షకులు విస్మయం వ్యక్తం చేశారు. గతంలో బాధ్యతాయుతమైన సంపాదకుడిగా, అంకితభావంతో పనిచేసిన వ్యక్తిగా గుర్తింపు పొందిన ఆయన.. ఇటువంటి గౌరవప్రదమైన వేదికపై ఇట్టి వ్యాఖ్యలు చేయడం సబబు కాదని పలువురు అభిప్రాయపడ్డారు.

అర్చకత్వం బ్రాహ్మణ కులవృత్తిగా ప్రకటించాలి

-బ్రాహ్మణులపై మందకృష్ణ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

-బ్రాహ్మిన్ ఆర్గనైజేషన్స్ ఫర్ సోషల్ సర్వీస్ డిమాండ్

సమావేశంలో అభివాదం చేస్తున్న బ్రాహ్మణ సంఘాల నాయకులు

హైదరాబాద్, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:

అర్చకత్వం బ్రాహ్మణ కులవృత్తిగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రకటించాలని బాహ్మిన్ ఆర్గనైజేషన్స్ ఫర్ సోషల్ సర్వీస్ కోఆర్డినేటర్ బసవరాజు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాలయాలలో పూజా విధానం నుండి పూజారులుగా బ్రాహ్మణులను తీసివేయాలని, బ్రాహ్మణులు పూజారిగా పేటెంట్ కలిగి వున్నారా అంటూ ఎమ్ఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను రాష్ట్రంలోని అన్ని బ్రాహ్మణ సంఘాల తరపున తీవ్రంగా ఖండిస్తూ వెంటనే వాక్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.భారతప్రభుత్వము నుండి పద్మశ్రీ పొంది సమాజములో అసమానతలు సృష్టించే విధంగా మాట్లాడటం శోచనీయమని వెంటనే కృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు రద్దు చేయాలని కోరారు. యుగయుగాలుగా దేవాలయాలలో పూజారులుగా పనిచేస్తున్నది, వేదాలు చదువుతున్నది, నేర్పుతున్నది బ్రాహ్మణులేనని గుర్తుచేసారు. ఈనాటికి దేశములో సనాతన ధర్మము పరిడవిల్లటానికి, హిందూధర్మం, సంస్కృతీ సాంప్రదాయాలు నిలబడివున్నాయంటే అందుకు బ్రాహ్మణులే కారణమని సమావేశములో పాల్గొన్న రాఘవేంద్రశర్మ ,గోపాల కృష్ణమాచార్యులు, వాసుదేవశర్మ,నారాయణం చక్రవర్తిశ ర్మ, రామచంద్రమూర్తి తదితరులు గుర్తుచేసారు. సమాజములో అసమానతలు పోయి సమానత్వం రావా లంటే ఏళ్ళ తరబడిగా వున్న రిజర్వేషన్ల కొనసాగింపును ప్రభుత్వాలు పున పరిశీలించాలని బ్రాహ్మణులకు కూడా అట్రాసిటీ చట్టం తేవాలన్నారు. సమాజములో బ్రాహ్మణుల గౌరవానికి భంగం కలిగించాలని ప్రయత్నిస్తే చూస్తూ కూర్చోలేమని హెచ్చరించారు. మతం మార్చుకుని రిజర్వేషన్లు అనుభవిస్తూ రెండుమతాలకు దెబ్బకొడుతున్న దళిత క్రైస్తవుల పైనాన్ని హైందవ కులాల వారు గమనించాలని కోరారు. ఈసమావేశములో ఈసమావేశములో, బాస్‌టీం సభ్యులు, ఎం.వి.శాస్త్రీ, సుబ్బారావు, లక్ష్మీనారాయణ, దేశాయ్, రాఘవరావు, ప్రమోద్, జ్యోతి, గంగేశ్వర్, కైలాష్, శ్రీనివాసరావు, సుధాకర శర్మ, బాలసాయి తదితరులు పాల్గొన్నారు.

భారత్ టెన్నిస్ జట్టుకు నగర క్రీడాకారుడు హృతిక్ నాయకత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ;

చెంగిచర్లలోని శ్రీ కనకదుర్గనగర్ కాలనీకి చెందిన యువ టెన్నిస్ క్రీడాకారుడు హృతిక్ 2026 జూనియర్ డేవిస్ కప్ ఆసియా/ఓషియానియా ఫైనల్ క్వాలిఫయింగ్ ఈవెంట్‌కు భారత్ నం.1 ప్లేయర్‌గా ఎంపికయ్యాడు. ట్రయల్స్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌లన్నింటిలో విజయం సాధించి హృతిక్ ఈ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ జట్టులో ఇతర సభ్యులుగా రిభవ్ సరోహా, తవీష్ ఎంపిక కాగా, జట్టుకు కోచ్‌గా రాణా బెనర్జీ వ్యవహరించనున్నారు. హృతిక్ ప్రస్తుతం హైదరాబాద్ హబ్సిగూడలోని ట్రినిటీ చాలెంజర్స్ టెన్నిస్ అకాడమీలో కోచ్‌లు హెన్రీ ప్రవీన్, రామకృష్ణ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నాడు. మాజీ డేవిస్ కప్ క్రీడాకారుడు విష్ణువర్ధన్ ఆయనకు మెంటర్‌గా మార్గదర్శనం చేస్తున్నారు. ఎంపిక ట్రయల్స్‌లో హృతిక్ అద్భుత ప్రదర్శన కనబరిచి హర్యానాకు చెందిన తవిష్‌పై 6-4, 6-3, పరంజయ్‌పై 7-5, 6-1, చండీగఢ్‌కు చెందిన రిభవ్‌పై 6-2, 6-0, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన లక్ష్యపై 6-4, 6-2, హర్యానాకు చెందిన దివేయ్‌పై 6-0, 6-2 తేడాతో విజయం సాధించాడు. ఈ ఎంపిక ట్రయల్స్‌ను అల్ ఇండియా టెన్సిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెలలో మార్చి 28 నుంచి 31 వరకు డెల్టా స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గౌరవ కార్యదర్శి జనరల్ అనిల్ ధూపర్ సహా సీనియర్ అధికారులు పర్యవేక్షించారు. ఓటమి లేకుండా అద్భుత ప్రదర్శనతో హృతిక్ జాతీయ ఎంపికల్లో నం.1 స్థానం దక్కించుకున్నాడు. ఇటీవల గురుగ్రామ్‌లో జరిగిన ఐటిఎఫ్ జూనియర్ టోర్నమెంట్‌లో సింగిల్స్ మరియు డబుల్స్ టైటిళ్లు గెలుచుకోవడం ద్వారా తన ప్రతిభను మరింత నిరూపించాడు. భారత్ జట్టు మే 18 నుంచి 23, 2026 వరకు శ్యామ్‌కెంట్‌లో జరగనున్న జూనియర్ డేవిస్ కప్ ఆసియా/ఓషియానియా ఫైనల్ క్వాలిఫయింగ్ ఈవెంట్‌లో పాల్గొననుంది. హైదరాబాద్‌కు చెందిన ఈ యువ క్రీడాకారుడు జాతీయ స్థాయిలో సత్తా చాటడంతో నగరానికి గర్వకారణంగా నిలిచాడు.

నేడే జయశంకర్ వ్యవసాయ వర్సిటీలో పంట మార్పిడిపై రైతు ప్రతినిధులతో సదస్సు

-రైతుల అభిప్రాయాలకి అనుగుణంగా ప్రభుత్వ విధానాలు ఉండాలి

-ఉపకులపతి అల్దాస్ జానయ్య

అత్తాపూర్ ఏప్రిల్3,ప్రభాతవార్త : పంటమార్పిడి ప్రాముఖ్యత ని దృష్టిలో ఉంచుకొని రైతు సంఘాల ప్రతినిధులు, అభ్యుదయ రైతులు, శాస్త్రవేత్తలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నేడు(శనివారం) విస్తృత స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలిపారు. శుక్రవారం ఉపకులపతి జానయ్య మాట్లాడుతూ... ప్రస్తుతం వ్యవసాయలో వస్తున్న మార్పులని దృష్టిలో ఉంచుకుని అధిక దిగుబడి, ఉత్పత్తి అనే విధానం తో పాటు ఆరోగ్య కరమైన ఆహార ఉత్పత్తి అనే విధానంతో వ్యవసాయ రంగం ముందుకు వెళ్లాల్సి ఉందని వివరించారు.ఆరోగ్యకరమైన ఆహారవ్యవస్థ కు పునాది పంటల మార్పిడే అని అయన అభిప్రాయ పడ్డారు. అదే విధంగా వివిధ రసాయనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం పేర్కొన్నారు. ఈ పంటల మార్పిడిని ప్రోత్సహించడం పై రైతుల అభిప్రాయాలను సేకరించడం కోసమే ఈ సదస్సు ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిలో రైతులు, శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వెల్లడించిన సూచనలు, అభిప్రాయాలని క్రోడీకరించి పంట మార్పిడి ప్రోత్సాహనికి ఏ రకమైన విధానాలు రూపొందించాలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు.

పార్టీని నమ్ముకుంటే ప్రతి ఒక్కరికి భవిష్యత్తు : బండి రమేష్

బండి రమేష్‌ను సన్మానించిన దృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

పార్టీ తల్లి లాంటిదని పార్టీ కంటే వేరే ఎవరు ఎక్కువ కాదని పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తే వ్యక్తిగత అభివృద్ధి కూడా సాధ్యమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి వివిధ స్థాయిలో పదవులు పొందిన 11 మంది నాయకులతో పాటు వివిధ పదవుల్లో ఉన్న సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన శుక్రవారం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. వారిని శాలువాలతో సన్మానించి అభినందించారు. వారికి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ జిల్లా పార్టీ పదవుల్లో నియామకం కోసం నియోజకవర్గంలో కులాలు, మతాలు, సీనియారిటీ సిన్సియారిటీ హానెస్టీ వంటి ఎన్నో గుణగణాలను పరిగణలోకి తీసుకొని పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. పదవులు పొందిన వారు సైతం భవిష్యత్తులో పార్టీ కోసం సైనికుల మాదిరి కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీ ఉపాధ్యక్షుడిగా నియోజకవర్గ ఇన్‌చార్జీ అందర్నీ సమన్వయం చేస్తూ పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని అందరికీ అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

శోభిల్లుతున్న తెలంగాణ ప్రజాకళ వైభవం

రవీంద్రభారతి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : తెలంగాణ అస్తిత్వాన్ని, కళావైభవాన్ని తరతరాలకు చాటిచెప్పే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ప్రాంగణంలోని పాల్కురికి సోమన్న మూల (ఘంటసాల కళామందిరం)లో 99 రోజుల సాంస్కృతిక కళాప్రదర్శనలతో తెలం గాణ ప్రజాకళ వైభవోపేతంగా శోభిల్లుతోంది. ఏప్రిల్ 1నుండి 99రోజులపాటు నిర్విరామంగా జరుపతలపెట్టిన ఈ సుదీర్ఘ కళాయజ్ఞంలో భాగంగా మూడవరోజు రాత్రి పెద్దపల్లి రాజ్‌కుమార్ బృందంచే ఒగ్గడోలు ప్రదర్శన; నాగర్ కర్నూల్ ప్రఖ్యాత హరికథ భాగవతార కళాకారిణి, పలు ప్రతిష్టాత్మక పురస్కారాల గ్రహీత పద్యాలయ ఆచార్య బృందంచే విశ్వా మిత్ర యాగ సంరక్షణ హరికథ గానం అత్యంత అద్భుతంగా ప్రదర్శింపబడి ఆహుతులకు నేత్రపర్వం కావించాయి.

7న బస్ భవన్ బచావో.. టిజిఎస్‌ఆర్టీసీ జెఎసి పిలుపు

ప్రసంగిస్తున్న టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి,

చిక్కడపల్లి ఏప్రిల్ 3 (ప్రభాతవార్త) : బస్ భవన్‌ను ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించడాన్ని నిరసిస్తూ ఈ నెల 7వ తేదీన బస్ భవన్ బచావో కార్యక్రమానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ శుక్రవారం పిలుపునిచ్చింది. ఆర్టీసీ ఆస్తులను కాపాడుకోవడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని నిర్ణయించింది. శుక్రవారం జరిగిన జేఏసీ సమావేశంలో చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి. మోలానా తదితరులు మాట్లాడారు. దశాబ్దాలుగా ఆర్టీసీ కార్యకలాపాలకు నిలయమైన బస్ భవన్‌లోని బిబ్లాక్‌ను జీఎస్‌టీ, ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగాలకు కేటాయిస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా జీవో జారీ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఏపీ ఆర్టీసీకి కేటాయించిన ఎబ్లాక్ తాళాలను అధికారులు పగులగొట్టి లోపలికి ప్రవేశించడాన్ని జేఏసీ తప్పుపట్టింది. షెడ్యూల్9లో ఉన్న ఉమ్మడి ఆస్తుల పంపకాలు ఇంకా పూర్తి కాలేదని, కార్పొరేషన్ ఆస్తులపై ప్రభుత్వానికి పూర్తి అధికారం లేకపోయినా బలవంతంగా స్వాధీనం చేసుకోవడం సరికాదని నేతలు పేర్కొన్నారు. ఆర్టీసీ ఆస్తులను అన్యాక్రాంతం చేయడం వెనుక సంస్థను ప్రైవేటీకరించే కుట్ర ఉందని వారు ఆరోపించారు. ఏప్రిల్ 7న గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కార్మికులందరూ ఐకమత్యంతో ఖిబస్ భవన్ బచావోఖిలో పాల్గొనాలని, అదే రోజు రాష్ట్రంలోని అన్ని డిపోల వద్ద గేటు ధర్నాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని జేఏసీ పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి. యాదగిరి, జె. రాఘవులు, కమలాకర్ గౌడ్, డి. గోపాల్, బుద్ధ విశాల్ పాల్గొన్నారు.

వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం : సిఐ రవికుమార్

సెల్‌ఫోన్ డ్రైవర్ వాహనాదారులకు చల్లాన్లు అందచేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

గోషామహల్,ఏప్రిల్ 3ప్రభాతవార్త: పెరుగుతున్న జనాభా అనుగుణంగా వాహనాదారులు ట్రాఫిక్‌నియమ నిబంధనలను పాటించాలని గోషామహల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌కోరారు.హైదరాబాద్ ట్రాఫిక్ అదనపు కమీషనర్ జోయల్ డేవిస్(ఐపిఎస్)ఆదేశాల మేరకు శుక్రవారం గోషామహల్ ట్రాఫిక్ పోలీసులు సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.ముస్లీజంగ్‌పూల్‌చౌరస్తా,గోషామహల్ తదితర ప్రాంతాల నుంచి సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసుకుంటూ వస్తున్న వాహనాదారులను అదుపులోకి తీసుకుని వారి ద్విచక్రవాహనాలపై ఉన్న చలాన్లు పరిశీలించి వారికి చల్లాన్లు అందచేశారు. ఈసందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ద్విచక్రవాహనాదారులు,త్రిచక్రవాహనాలు,కార్ల నడిపించే డ్రైవర్లు సెల్‌ఫోన్లు మాట్లాడుకుంటూ వాహనాలను నడిపితే ప్రమాదాలకు గురై అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.ముఖ్యంగా సెల్‌ఫోన్ డ్రైవింగ్ చాలాప్రమాదకరమన్నారు.ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందన్నారు.హెల్మెట్‌తోపాటు డ్రైవింగ్ లైసన్స్,ఆర్.సి, పోల్యుష్యన్ సర్టిఫికెట్ కూడా వెంట పెట్టుకుని వాహనాలను నడిపించాలన్నారు.ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని,లేని పక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో ఎస్ఐలు శ్రీనయ్య పర్వతాలు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

కాలనీ అధ్యక్షులుగా తేలు కుంట సతీష్ గుప్తా

కాలనీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న తేలు కుంట సతీష్ గుప్తా

కంటోన్మెంట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్, 5 వ వార్డ్, వాసవి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా తేలు కుంట సతీష్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా శుక్రవారం కాలనీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా మనుసానిపల్లి అమర్నాథ్, కార్యదర్శిగా మణిగండ్ల శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శిగా కర్మూరి మూరి వెంకటేష్,కోశాధికారిగా మాజేటి రాజేష్, కార్యవర్గ సభ్యులుగా ఏ మనోజ్ కుమార్ జి రాంబాబు, టి రాకేష్, టి వీరేష్ లింగం లు ఎన్నికయ్యారు. వీరి పదవి కాలం రెండు సంవత్సరాల పాటు ఉంటుంది. వాసవి నగర్ కాలనీ అధ్యక్షులుగా తేలుకుంట సతీష్ గుప్తా 4 సార్లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాసవి నగర్ కాలనీ వాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కాలనీలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు తనకు అప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

ఘనంగా దొడ్డి కొమురయ్య 99వ జయంతి

దొడ్డి కొమురయ్యకు నివాళులు అర్పిస్తున్న నేతలు

కంటోన్మెంట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: దొడ్డి కొమురయ్య 99వ జయంతి సందర్భంగా అంజయ్యనగర్‌లోని ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు గజ్జెల నాగేష్ పాల్గొన్నారు. కొమురయ్య జీవితం పోరాటం, స్వాభిమానం, పీడితుల కోసం న్యాయం యొక్క ప్రతీక గా నిలిచారని కొనియాడారు. ఆయన స్ఫూర్తి, సమానత్వం కో సం పోరాడాలని, ప్రజల పక్షాన నిలవాలని ఎల్లప్పుడూ ప్రేరణ ఇస్తుందన్నారు.

అనారోగ్య బాధితులకు సిఎం సహాయనిధి వరం

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేస్తున్న దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, దేవరకొండ శ్రీనివాస్ తదితరులు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్3 ప్రభాతవార్త

ఆర్థిక ఇబ్బందుకుతోడు అనారోగ్యం బారినపడి చికిత్స పొందే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని భారత రాష్ట్రసమితి కుత్బుల్లాపూర్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్ అన్నారు. కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్‌కు గతంలో ఇద్దరు లబ్దిదారులు తోటనాగేశ్వరరావు తండ్రి రామదాసుకు ఒకలక్ష యాభైవేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధితోపాటు ,రంగారెడ్డినగర్‌కు చెందిన ఎం.నర్సింగ్ రావు తండ్రి ఆనంద్‌కు రెండులక్షల రూపాయలను మంజూరీ చేయించారని తెలిపారు. వీరికి శుక్రవారం చింతల్‌లోని ఎంఎల్ఏ పార్టీ కార్యాలయంలో ఎల్ఓసిలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా భారతరాష్ట్రసమితి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, కుత్బుల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, జల్దాలక్ష్మినాథ్, డివిజన్ ప్రధానకార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు సుధాకర్, బోలోజు కిశోర్‌చారి, ఏర్వ సాయికిరణ్(బంటి), ఎం.డి. నసీరొద్దీన్, ఆంజనేయులు, రమణారెడ్డి, కొత్త నర్సింహారెడినడ, కళ్ళెం శ్రీనివాస్, రహీం, అల్లాఉద్దీన్, డి.జె.రమేశ్, తిమ్మయ్య, రాంచదర్, ఆనంద్, నార్లకంటి బాలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ జిల్లా డాక్టర్ సెల్ చైర్మన్‌గా తేజస్వి

హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : టీపీసీసీ డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం ఖైరతాబాద్ జిల్లా చైర్మన్‌గా డా. తేజస్వి నియమితులయ్యారు. శుక్రవారం గాంధీభవన్‌లో రాష్ట్ర డాక్టర్ సెల్ చైర్మన్ డా.యం.రాజీవ్ ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా.తేజస్వి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని, తనపై పెట్టిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆమె తెలిపారు.

అదృశ్యమైన చెత్త సేకరణ కార్మికుడి హత్య

ఉప్పల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : రెండు నెలల క్రితం అదృశ్యమైన ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన మేడిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చెంగిచర్ల గణేష్‌నగర్ నివాసం ఉంటున్న పండిపాటి బక్కయ్య (33) ఆదిభట్ల ప్రాంతంలో జీహెచ్ఎంసీ చెత్త సేకరణ పని చేస్తున్నాడు. గతేడాది డిసెంబరు 30న ఇంటి నుంచి పనికి వెళ్లి తిరిగి రాలేదు. జనవరి 21న కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో మేడిపల్లి ఎస్ఐ ఉదయభాస్కర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు అనుమానంతో బక్కయ్యతో పని చేసే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. తామే హత్య చేసి కొర్రెముల బాచారం వద్ద ఉన్న మూసీ వంతెన వద్ద పడేసినట్లు వారు అంగీకరించినట్లు తెలిసింది. గురువారం మేడిపల్లి ఎస్ఐలు ఉదయభాస్కర్, నర్సింగ్‌రావు నిందితులను తీసుకుని వంతెన వద్దకు వెళ్లి గాలించి ఓ సంచిలో ఉన్న ఎముకలను స్వాధీనం చేసుకున్నారు. బక్కయ్యకు ఆదిభట్లలో చెత్త సేకరణ ప్రాంతం ఎక్కువగా ఉంది. అందులో సగం ఏరియా తమకు ఇవ్వాలని నిందితులు అడుగుతున్నారని, ఇవ్వకపోవడంతో హత్య చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. నిందితుడు అదృశ్యమై రెండు నెలలు గడిచినా పోలీసులు సకాలంలో విచారణ చేయకపోవడం వల్లే హత్యకు గురైయ్యాడని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వీడియోలు చూపించి.. లైంగిక దాడికి యత్నించి..!

- గదిలో నిర్బంధించిన హెడ్ చెఫ్‌పై ఫిర్యాదు చేసిన మహిళా చెఫ్

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

మద్యం తాగించి, అసభ్యకర వీడియోలు చూపించి ఒక చెఫ్‌పై లైంగిక దాడికి యత్నించిన హెడ్ చెఫ్‌పై ఫిల్మ్‌నగర్ ఠాణాలో కేసు నమోదైంది. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఫిల్మ్‌నగర్ ప్రాంతంలో నివసించే ఒక మహిళా చెఫ్ గచ్చిబౌలిలోని ఒక రెస్టారెంట్‌లో చెఫ్‌గా పనిచేస్తుంది. గత వారం రోజులుగా ఆనారోగ్యంతో ఉండటంతో ఆమె విధులకు హాజరు కావడం లేదు. ఈ క్రమంలోనే రెస్టారెంట్‌లో పనిచేసే హెడ్ చెఫ్ శ్యాం గురువారం ఫోన్ చేసి స్టాఫ్ మీటింగ్ ఉందని, ఫిల్మ్‌నగర్‌లోని తన ఇంట్లో ఏర్పాటుచేస్తున్నానని, హాజరుకావాలని సూచించాడు. ఈ క్రమంలోనే అతని ఇంటికి మహిళా చెఫ్ వెళ్లగా ఆమెకు బలవంతంగా మద్యం తాగించి అశ్లీల వీడియోలను చూపించి ఆమెపై లైంగిక దాడికి ప్రయత్నం చేశాడు. ఆమె నిరాకరించడంతో కోపంతో ఛాతి, కడుపు భాగాల్లో తన్ని గదిలో బంధించాడు. అనంతరం గదిలోకి వచ్చిన అతన్ని తోసేసి బయటకు వచ్చిన ఆమె అర్ధరాత్రి దాటిన తరువాత 12.30 గంటల సమయంలో 100కు సమాచారం అందించింది. దీంతో పోలీసులు మహిళా చెఫ్ వద్దకు చేరుకున్నారు. ఆమె ఫిర్యాదు మేరకు సెక్షన్ 75, 127(2), 18(1) బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాదక ద్రవ్యాలు రవాణా చేస్తున్న నైజీరియన్ మహిళ అరెస్టు

-7.5 గ్రాముల కొకైన్ సీజ్



మాదక ద్రవ్యాలు రవాణా చేస్తున్న నైజీరియన్ మహిళను అరెస్ట్ చేసిన సికింద్రాబాద్ డీటీఎఫ్ పోలీసుల బృందం.

బేగంపేట ఏప్రిల్ 3,ప్రభాతవార్త : ముంబై నుంచి హైదరాబాద్ కు మాదక ద్రవ్యాలు తీసుకు వచ్చి విక్రయించే నైజీరియన్ మహిళ జేమ్స్ టెస్లింగ్ యామ్యూనల్ (34)ను అదుపులోకి తీసుకుని విచారించగా ఆమె వద్ద రూ2.35లక్షల విలువ చేసే 7.5గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ముంబై నుంచి హైదరాబాద్‌కు నైజీరియన్ మహిళ డ్రగ్స్ తీసుకొస్తుందనే సమాచారం మేరకు సికింద్రాబాద్ డీటీఎఫ్ సీఐ సౌజన్య, ఎస్సై శివకృష్ణ సిబ్బంది వలపన్ని నిందితురాలిని పట్టుకున్నారు.నైజీరియాకు చెందిన జేమ్స్‌టెస్లింగ్ యామ్యూనల్ (34)వద్ద ఉన్న 7.5కొకైన్ స్వాదీ.నం చేసుకున్నారు.ముంబై నుంచి ప్యారడైజ్ ప్రాంతంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రి ప్రాంతానికి వస్తున్నట్లు పక్కా సమాచారం అందుకున్న సీఐ సౌజన్య,ఎస్సై శివకృష్ణ,కానిస్టేబుల్ రాజు, రవి,శిల్పకలసి కాపుగాసారు.ప్రయివేటు ఆస్పత్రి వద్దకు ఆటోలో వచ్చిన నైజీరియన్ మహిళను డీటీఎఫ్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు.నిందితురాలి వద్ద ఐదు ప్యాకెట్లలో ఉన్న 7.5గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ముంబైలో గ్రాముకు రూ 15000లు చొప్పున కొనుగోలు చేసి హైదరాబాద్ లో గ్రాము రూ 30వేలకు అమ్మడానికి డ్రగ్స్‌రు తీసుకు వచ్చినట్లు విచారణలో వెల్లడైంది.తదుపరి విచారణ నిమిత్తం నిందితురాలిని సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.కొకైన్ పట్టుకున్న డీటీఎఫ్ సికింద్రాబాద్ ఎక్సైజ్ డీటీఎఫ్ సీఐ సౌజన్యతో పాటు సిబ్బందిని హైదరాబాద్ డీసీ అనిల్‌కుమార్ రెడ్డి,ఏఎస్ శ్రీనివాసరావులు అభినందించారు.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పరాంకుశం మాధవ్

అధ్యక్షుడు రామంచద్రరావును కలిసిన మాధవ్

అల్వాల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పరాంకుశం మాధవ్ ఎన్నికయ్యారు. అల్వాల్ మున్సిపల్ కౌన్సిల్‌లో సభ్యుడిగా పని చేసిన ఆనుభవం ఆయనకు ఉంది. పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు పని చేస్తానని పేర్కొన్న ఆయన ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు రామంచద్రరావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా కృషి

శివ బస్తీలో ప్రజా సమస్యలు ఆడిగి తెలుసుకుంటున్న అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్.

యూసుఫ్‌గూడ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాల కృషి చేయటం జరుగుతుందని అల్లాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ గౌడ్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని శివ బస్తీలో స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి సమస్యలపై పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల బస్తీలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ పాదయాత్ర నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకుని అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో ముఖ్యంగా పారిశుధ్య సమస్య దోమల సమస్య, గంజాయి సేవించిన పోకీర సమస్య అధికంగా ఉందని వీటన్నింటిని తొందర్లోనే పరిష్కరించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా బోరబండ నుంచి రైల్వే స్టేషన్ వరకు ఆర్టీ బస్సులు నడిపే విధంగా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని బస్తీల కాలనీలలో పాదయాత్రలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవి, వేణు, శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ, నాగరాజు, గణేష్ గౌడ్, అశోక్, శ్రీధర్, వాసు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో తనకు గుర్తింపు ఇవ్వడం ఆనందకరం

-ఇండియన్ ప్రజా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చెన్నారెడ్డి

గూడూరు చెన్నారెడ్డికి ఆవార్డు అందజేస్తున్న విశ్వగురువు శ్రీ సత్యవోలు రామ్‌బాబు.

యూసుఫ్‌గూడ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

సామాజిక సేవలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న ఇండియన్ ప్రజా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు చెన్నారెడ్డికి శుక్రవారం విశ్వ గురువు వ్యవస్థాపకుడు శ్రీ సత్యవోలు రామ్‌బాబు దేశంలోని వివిధ హోదాలలో, వివిధ రంగాలలో విశిష్ట కృషి చేసిన వారికి బహుమతులను ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే డాక్టర్ గూడూరు చెన్నారెడ్డికి విశ్వగురువు ప్రపంచ రికార్డ్ కామదేను ఆవార్డును స్వయంగా అందజేశారు. అందుకు ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ తనకు ఈ ఆవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని భవిష్యత్‌లో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయడానికి ఒక బాధ్యత తీసుకుంటానమి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షులు గూడూరి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా మంద జగన్ ఎన్నిక

సికింద్రాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: వారాసిగూడ ఏకశిలా వద్ద సికింద్రాబాద్ పద్మశాలి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సికింద్రాబాద్ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా మంద జగన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలోని ప్రతి ఒక్కరిని కలుపుకుని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద చెత్తను వేయకండి: డీఎంసీ

ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద చెత్తను తొలగిస్తున్న దృశ్యం

సికింద్రాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ట్రాన్స్‌ఫార్మర్‌ల పరిసరాలలో చెత్తను వేస్తే సహించేది లేదని జీహెచ్ఎంసీ తార్నాక సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి తెలిపారు. శుక్రవారం విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఉన్న చెత్తను, ఇతర వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద స్థానికులు చెత్తను వేయడం వల్ల తొలగించడానికి సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. షాక్ కొడుతుందన్న భయంతో చెత్తను తొలగించకపోవడంతో నిలువలు పెరిగిపోతున్నాయని చెప్పారు. ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయకుండా చెత్తను తరలించే సిబ్బందికి అందజేయాలని కోరారు. ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద చెత్తను వేస్తే చర్యలు తీసుకోకతప్పదన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ నాగమణి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బిసి కమిషన్ చైర్‌పర్సన్ సాధ్వీ నిరంజన్ జ్యోతిని కలిసిన బిజెపి నాయకులు

జాతీయ వెనుక బడిన తరగతుల కమిషన్ చైర్‌పర్సన్ సాధ్వీ నిరంజన్ జ్యోతిని కలిసిన పాతబస్తీ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ,మీర్ ఖాజం అలీ బాక్రీ,

చార్మినార్,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

జాతీయ వెనుక బడిన తరగతుల కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమితులైన సాధ్వీ నిరంజన్ జ్యోతిని ఢిల్లీలో పాతబస్తీకి చెందిన బిజెపి తెలంగాణ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ మర్యాద పూర్వకంగా కలిశారు.చైర్‌పర్సన్ సాధ్వీ నిరం జన్ జ్యోతిని శాలువ కప్పి అభినందించి చారిత్రాత్మక బీబీ- కా-ఆలం ఫోటో అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మీర్ ఖాజం అలీ బాక్రీ,సయ్యద్ రెహాన్ హైదర్ గ్రేస్ పాల్గొన్నారు.

లైఫ్ ఛేంజింగ్ రివైవల్ చర్చ్ పి.జే స్టీఫెన్ పాల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని కే జే ఆర్ గార్డెన్స్ నుండి ప్రారంభమైన శాంతి ర్యాలీలోగుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

పద్మనగర్ ఫేస్-2లో నిర్వహించిన గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న జాలిగం రాకేష్

గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న విజయారెడ్డి.

గుడ్ ఫ్రైడే సందర్భంగా సనత్‌నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో లోక రక్షకుడు ఏసుక్రీస్తు సిలువ మరణాన్ని స్మరిస్తూ క్రాస్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మిన్నంటిన గుడ్‌ఫైడే ప్రార్థనలు

ఎస్ఐఆర్ ప్రత్యేక సవరణకు సహకరించాలి

సవరణ ప్రక్రియను పరిశీలిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్.

కార్వాన్,ఏప్రిల్ 2(ప్రభాతవార్త)

కార్వాన్ నియోజకవర్గం అంతటా కొనసాగుతున్న ఎస్.ఐ.ఆర్ ప్రత్యేక సవరణ బూత్ స్థాయి మ్యాపింగ్ పనిని ఏఐఎంఐఎం పార్టీ కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ ఇంటింటికీ వెళ్లి సమీక్షించారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ..ఓటర్ల రికార్డుల సరైన ధృవీకరణ,ఖచ్చితత్వాన్ని నిర్ధారించడానికి ,బి.ఎల్.ఓ.లు 2002 ఓటర్ల జాబితా ఆధారంగా మ్యాపింగ్‌ను చురుకుగా నిర్వహిస్తున్నారన్నారు. ఏఐఎంఐఎం పార్టీ మాజీ కార్పొరేటర్లు, ఏఐఎంఐఎం ప్రాథమిక యూనిట్ అధ్యక్షులు, క్రియాశీల కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పూర్తి చురుకుగా ఉంటూ,అధికారులకు మద్దతునిస్తూ,అర్హులైన ప్రతి పౌరునికి సరైన మార్గనిర్దేశం అందేలా చూస్తూ,వారిని చేర్చుకునేలా చూసుకుంటారన్నారు.నివాసితులందరూ బిఎల్ఓలకు సహకరించాలని,ప్రజలుఏఐఎంఐఎం సహాయ కేం ద్రాన్ని ఉపయోగించుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అభ్యర్థిస్తున్నామన్నారు

వసంత నగర్‌లో అగ్నిప్రమాదం...

దగ్ధమైన ఫర్నిచర్ , ఇంటి వస్తువులు..

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని వసంత నగర్‌లోని ఓ ఇంట్లో అగ్నిప్రమాదం జరిగి ఫర్నిచర్‌తో పాటు ఇంటి వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. వసంత నగర్‌లో నివసించే నాగేశ్వరరావు ఇంటిలో శుక్రవారం తెల్లవారుజామున ఏసీ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో ఒకసారిగా మంటలు రావడంతో ఇంట్లో వాళ్ళు బయటికి పరుగులు తీశారు. మంటలు ఎంతకు అదుపులోకి రాకపోవడంతో వెంటనే ఫైర్ ఇంజన్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఎలాంటి ప్రాణా నష్టం జరగకపోగా ఇంట్లోని వస్తువులు కాలిపోవడంతో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగినట్లు పోలీసులు తెలిపారు.

దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణలో బిసి చైతన్యం

:చిరంజీవులు, బాలగోని బాలరాజ్‌గౌడ్

నమావేశంలో మాట్లాడుతున్న చిరంజీవులు,చిత్రంలో బీసీ పొలిటికల్ ఫ్రెండ్ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్ తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి అయ్యేవరకు పోరాటం చేస్తామని బీసీ మేధావుల ఫోరం చైర్మన్ మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు,బీసీ పొలిటికల్ ఫ్రెండ్ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్ పిలుపు నిచ్చారు.శుక్రవారం చిక్కడపల్లిలోని బీసీ పొలిటికల్ ఫ్రంట్ బీసీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యాలయంలో వైస్ చైర్మన్ ఎస్ దుర్గయ్య గౌడ్ అధ్యక్షతన దొడ్డి కొమరయ్య 99వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిరంజీవిలు,బాలరాజు గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణలో బీసీ జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ లు అయిలి వెంకన్న గౌడ్, ఎల్లికట్టే విజయ్ కుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, బైరు శేఖర్, బి నాగభూషణం, హర్షవర్ధన్ గౌడ్, బాలగోని వెంకటేష్ గౌడ్, లింగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య,ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం

వైద్య శిబిరంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు నయ్యద్ ఖలీద్ సైపుల్లా,కాంగ్రెస్ నాయకులు ముజీబుల్లా షరీఫ్,వెంకటేష్ గౌడ్,రజాఅలీ మీర్జా

చార్మినార్,ఏప్రిల్ 3 ప్రభాతవార్త : పాతనగరం ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు సయ్యద్ ఖలీద్ సైపుల్లా అన్నారు.చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం బాలాజీట్టి ఖేత్ ప్రాంతంలో శుక్రవారం తెలంగాణ తాజ్ మహిళా వెల్ఫేర్ సోసైటీ,దారుషిఫా అర్బన్ ప్రైమరీహెల్త్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ముజీబుల్లా షరీఫ్,నియోజకవర్గం కాంగ్రెస్ కమిటి మాజీ ఇంఛార్జీ కె.వెంకటేష్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య,ఆరోగ్య రంగాలకుఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు.పలు ప్రాంతాలకు చెందిన ప్రజలకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.మహేశ్వరీ,తెలంగాణ తాజ్ మహిళా వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు రజా అలీ మీర్జా,కాంగ్రెస్ నాయకులు అస్లాం షరీఫ్ పాల్గొన్నారు.

అమరావతికి చట్టబద్ధత చారిత్రాత్మక విజయం

సికింద్రాబాద్ పార్లమెంట్ టిడిపి నేతలు

స్వీట్లు పంచుకుంటున్న తెలుగుదేశం నేతలు

ముషీరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి భారత పార్లమెంట్ ఉభయసభల్లో చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం యావత్ తెలుగు జాతి గర్వించదగిన చారిత్రాత్మక విజయమని సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్‌లు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నేతలు స్వీట్లు పంచిపెట్టుకుని, సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు, నవ్యాంధ్ర రూపశిల్పి నారా చంద్రబాబునాయుడు చేసిన రాజీలేని పోరాటానికి, అమరావతి రైతుల త్యాగానికి దక్కిన గొప్ప గౌరవమే ఈ చట్టబద్ధత అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు జి.అనిల్‌కుమ, తడక వినోద్, పరశురాం, భానుప్రకాష్, సుక్రవేది, యాదగిరి పాల్గొన్నారు.

పార్కు స్థలం కబ్జా.. పరిశీలించిన బిఆర్ఎస్ నేత

ఉద్యానవనం వద్ద అధికారులతో మాట్లాడుతున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి.

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 3, ప్రభాతవార్త:

ఖరీదైన ఉద్యానవన స్థలాలు కబ్జాకు గురవుతుంటే అధికారులు మౌనముద్ర వహించడం దేనికి సంకేతమని ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంఛార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 9లోని సత్య ఎన్‌క్లేవ్- వెనుక ఉన్న లహోటి లే అవుట్‌ను కలుపుతూ 2 వేల గజాల విస్తీర్ణంలో జీహెచ్ ఎంసీ పార్కు ఉంది. ఈ ఉద్యానవనాన్ని రక్షించేందుకు పార్కు చుట్టూ ప్రహారీ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 12 లక్షలు మంజూరు చేసింది. అయితే తాజాగా ఈ ఉద్యానవన స్థలంలో అక్కడ నిర్మాణ చేపడుతున్న నిర్మాణదారుడు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేశాడన్నారు. వీటిని శుక్రవారం మన్నె గోవర్ధన్‌రెడ్డి పలువురు బీఆర్ఎస్ నేతలతో కలిసి పర్యటించి పరిశీలించారు. జీహెచ్ఎంసీ ఏఈ వెంకటేష్‌తో మాట్లాడాడు. ప్రహారీ నిర్మాణం చేపట్టాలని, గ్రిల్స్ ఏర్పాటుచేయాలని సూచించారు. ఫుట్‌పాత్‌లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను తొలగించాలని ఎలక్ట్రికల్ ఏఈకి సూచించారు. పార్కు స్థలం కబ్జా కాకుండా తాము కాపాడుతామని కాలనీవాసులకు హామినిచ్చారు.

బస్తీ సమస్యలను పరిశీలించిన అధికారులు

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 3, ప్రభాతవార్త:

ఫిలింనగర్ దుర్గా భవానీ నగర్ బస్తీలో నీటిలో ప్రెషర్, కాలువ నీరు పొంగిపొర్లుతున్న సమస్యలపై అధికారులు పరిశీలించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశాల మేరకు జలమండలి అధికారులు, బస్తీ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగ్‌రావు పాల్గొన్నారు. కొత్త పైపులైన్లు, అదనపు బూస్టర్ అవసరమని గుర్తించి, వారం రోజుల్లో అంచనా సిద్ధం చేసి నిధుల కోసం పంపిస్తామని తెలిపారు. వేసవిలో నీటి కొరత నివారణకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

వార్త CLASSIFIEDS

FOR SALE

★ 1150 sft Apartment for Sale @ Malti Naik Plaza Abids 65 Lac only, Call 7416393362 or 9573284811

(Ro.No.26-61)

గమనిక

ఫ్లాస్‌ఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న ఒప్పందములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT & SESSIONS JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: MEDCHAL
O.S.NO. 61 OF 2024

BETWEEN:-
M.Premalatha Reddy ...Plaintiff

AND

Medasani Sarojini @ Laxmi & Others ...Defendants

To,
1. Sudhakar Reddy
S/o. Late Sri. J. Laxmi Reddy, Age: 60 years, Occ: Business, R/o. H.No. 2-93/70, Dwarakapuri Colony, Gopal Nagar, Bollarum, Secunderabad - 10, T.G **(Def. No.7)**

2. Talla Srinivas Reddy,
S/o. T.Satyanarayana Reddy, Aged about 44 years, Occ: Farmer, R/o. H.No. 1-100/4, Bomraspet Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri District. **(Def. No.13)**

Please take notice that the above-named Plaintiffs have filed the above suit against you for the relief of specific performance of contract in the above court and the above said suit is posted on **05-05-2026 at 10:30 AM** for your appearance either in person or through an advocate, failing which the case will be decided in your absence as per law.

// By order of Hon'ble court //
Sd/-
M. RAGHAVENDER REDDY
TS/15/7/2013
ADVOCATE
R/o: H.No: 5-65/1, Poodur (V) Medchal (M & D), 501 401.
Cell: 9963027515

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT & SESSIONS JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S.NO. 170 OF 2023

BETWEEN
Mora Yadaiah ...Plaintiff
And
Mora Shanker @ Shankaraiah & Others ...Defendants

To,
1. Smt. M. Urmila, W/o. M. Ashok, D/o. Late. M. Pentaiah Aged about: 38, Occ: Housewife, R/o. Suraram Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal - Malkajgiri District. **(Def. No.3)**

2. M. Srinivasa Rao, S/o. Late. M.L.N Rao, Aged about: 58, Occ: Business, R/o. Plot No.22, Road No.22, Vivek Nagar Colony, Kukatpally, Hyd-Bad-500072. **(Def. No. 4)**

Please take notice that the above-named Plaintiffs have filed the above suit against you for the relief of specific performance of contract in the above court and the above said suit is posted on **30-06-2026 at 10:30 AM** for your appearance either in person or through an advocate, failing which the case will be decided in your absence as per law.

"By order of Hon'ble court"
Sd/- M. RAGHAVENDER REDDY
TS/15/7/2013
ADVOCATE
R/o: H.No: 5-65/1, Poodur (V) Medchal (M & D), 501 401.
Cell: 9963027515

IN THE COURT OF HON'BLE IIIrd Addl. DISTRICT & SESSIONS JUDGE, R.R. DISTRICT:: AT. L.B.NAGAR
I.A. No. 702 of 2025
In
O.S. No. 1143 of 2018

Between:
T. Mallesh Yadav ...Plaintiff
And
K. Sri Ram Reddy & others ...Defendants

To,
Res No-58- Malathi Devi Vangooru W/o. Ashok Vardhan Reddy, R/o. Flat No. 402, SMR VinayEleganoe, Keshava Nagar Colony, Mettuguda, Secunderabad-500017, T.S.

NOTICE

Take notice that the above plaintiff filed the above I.A against you for impleadment in above case in respect of the suit property i.e., in Sy No: 494 situated at Nadergul Village, Balapur (M), R.R District, for Declaration of Title perpetual Injunction and the above case is posted to **29/4/2026** for your appearance. Make it convenient to appear on **29/4/2026 at 10.30 AM** before the above court either in person or through advocate, otherwise the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
(A. Ramesh Yadav)
A. Shobha Rani
Advocates
#14-158, Shamshabad Vill. R.R.Dist **Cell: 9440097099**
Counsel for Plaintiff

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUDGE-CUM-VI SENIOR CIVIL JUDGE, CITY SMALL CAUSES COURT, AT : HYDERABAD.
I.P.No. 10 OF 2023

BETWEEN :
M/S. Dayal Rice Mart . ..Petitioner/Debtor
AND
M/s. Venkateshwara Rice Canvassers & others ...Respondents/Creditors

To
1. Mr. Rakesh Kumar Tikaliya
C/o. Manakchand Tikaliya, Flat No-403, Sai Unique Residency, Asmangadh, Malakpet, Hyderabad – 500036.
2. M/s. Lending Kart Technologies, 154 & 155, IInd wework, Raja Pushpa Summit, Nanakramguda Road, Financial District, Manikonda Jagir, Hyderabad-500032.
...Respondents 3 & 15

Please take notice that **Mr. Ashok Kumar Chandak** Proprietor of M/s. Dayal Rice Mart has filed Insolvency Petition I.P. No.10 of 2023 on the file of Hon'ble Addl.Judge-Cum-VI Senior Civil Judge,City Small Causes Court, Hyderabad, seeking to declare him as insolvent. Please take notice that the said case is posted to **01-05-2026** and 1&2 of you are called upon to appear before the Hon'ble court at 10-30 A.M. in person or through your Counsels. Otherwise the Hon'ble court would pass appropriate Orders.

(BY ORDERS OF THE HON'BLE COURT)
Sd/- A.N.SRINIVAS
Kamal K. Bohra,
Advocates,
Plot No.53, Sanjeevani Hills Colony, Hyderguda, Attapur, Ranga Reddy-500048.
COUNSEL FOR PETITIONER





కుప్పలుగా చేశారు..తీయడం మరిచారు

సూర్యవంశీ కాలనీ కమాన్ వద్ద మట్టి కుప్పలు

హాయత్ నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:
విజయవాడ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో మట్టి కుప్పల కారణంగా ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకు వస్తుందోనని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్వీస్ రోడ్డులో పెద్ద అంబర్‌పేట సూర్యవంశీ కాలనీ కమాన్ నుండి విజయ ఆసుపత్రి వరకు పలుచోట్ల వర్షాలకు కొట్టుకు వచ్చిన మట్టిని పది రోజుల క్రితం పారిశుధ్య సిబ్బంది శుభ్రం చేసి కుప్పలుగా నేర్పారు. అయితే మట్టి కుప్పలను తొలగించక పోవడంతో అవి ప్రమాదకారంగా మారాయి. సర్వీస్ రోడ్డు కావడంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చినపుడు మట్టికుప్పల మీదుగా వెళ్లడం... అదుపు తప్పడం జరుగుతోంది. ఏ క్రమంలో వాహన దారులు ప్రమాదాలకు లోనవుతున్నారు. అటు జాతీయ రహదారి విభాగం అధికారులు ఇటు జీహెచ్ఎంసీ అధికారులు దీనిపై పట్టించు కోవడం లేదు. వెంటనే మట్టికుప్పలను తొలగించి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలు ధర్మమార్గాన్ని అనుసరించాలి : పాస్టర్ సామ్యూల్ బాబు

బేతనియ బాప్టిస్టు చర్చిలో ప్రసంగిస్తున్న పాస్టర్ రెవరెండ్ సామ్యూల్ బాబు,తదితరులు

మలక్ పేట ,ఏప్రిల్ 3, ప్రభాతవార్త:
ప్రజలు ధర్మమార్గాన్ని అనుసరించాలని పాస్టర్, రెవరెండ్ సామ్యూల్ బాబు పేర్కొన్నారు. మూసారాంబాగ్ కృష్ణ తులసి నగర్ లోని బేతనియ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ సామ్యూల్ బాబు ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే సాడ్ ఫ్రైడే కాదని, శుభ శుక్రవారం అని తెలియజేశారు. యేసుక్రీస్తు శిలువని ఎక్కి తమ ప్రాణాలను విడిచిపెట్టిన రోజని వివరించారు. ఏసుక్రీస్తు జీవితం మానవాళి అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరులపై దయాగుణం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటల గురించి డేవిడ్ దౌలప్ప, రెవరెండ్ సామ్యేల్ బాబు కుచిపూడి, సిస్టర్ లీనా రెడ్డి ప్రోగు, కొండ దయాకర్, రెవరెండ్ రమేష్ బాబు, రెవరెండ్ సైలస్ రెజినాల్డ్ భైరపోగు, రెవరెండ్ సామ్యూల్ బాబు భైరబోగు తదితరులు వివరించారు. అదేవిధంగా ప్రత్యేక ప్రార్థనలను, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శం : పాస్టర్ ప్రభు చరణ్

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న పాస్టర్ వయోలా, చిత్రంలో ఫౌండర్ పాస్టర్ ప్రభు చరణ్ తదితరులు

మలక్ పేట,ఏప్రిల్ 3, ప్రభాతవార్త:
ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని క్రిస్టియన్ లైఫ్ సెంటర్ చర్చ్ ఫౌండర్ పాస్టర్ ప్రభు చరణ్, చర్చి పాస్టర్లు వయోల, వన్య ఇమన్యుయేల్ లు పేర్కొన్నారు. మూసారాంబాగ్ క్రిస్టియన్ లైఫ్ సెంటర్ చర్చిలో వారి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సోదర భావంతో మెలగాలని పేర్కొన్నారు. ప్రేమ, కరుణ ద్వారా ప్రజల్లో ఆనందాన్ని నింపిన యేసు క్రీస్తు జీవితం సదా అనుసరణీయమని అన్నారు. ఏసుక్రీస్తు శిలువ పై పలికిన ఏడు మాటల గురించి వివరించారు. అదే విధంగా ప్రత్యేక ప్రార్థనను నిర్వహించి భక్తిశ్రద్ధలతో భక్తి గీతాలను ఆలకించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

హరిహర క్షేత్రంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు మంగళగిరి శ్రీనివాసాచార్యులు, చంద్రశేఖర శర్మ తదితరులు

మలక్ పేట , ఏప్రిల్ 3, ప్రభాతవార్త :
మలక్ పేట పల్టాన్ లోని శ్రీ హరి హర క్షేత్రంలో శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేవాలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు మంగళగిరి శ్రీనివాసచార్యులు,కాసుల చంద్రశేఖర శర్మ, దేవాలయం ఇఒ జోషి మార్తాండరావు, చైర్మన్ సూగురు రమేష్, దేవాలయం సభ్యులు శెట్టి విజయకుమార్, సరాపు శ్రీహరి, వనం సత్యేందర్, రొడ్డ రమేష్, రేణు అగర్వాల్, పారిజాతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య ఆశయాలు నెరవేర్చాలి



కొమరయ్య విగ్రహానికి పూలమాల వేస్తున్న పోల్కం ప్రశాంత్‌ముదిరాజ్

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:
తెలంగాణ సమరయోధుడు దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి ఓబీసీ మోర్చా ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు పోల్కం ప్రశాంత్‌ముదిరాజ్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ వద్ద శుక్రవారం ఏర్పాటుచేసిన తెలంగాణ పోరాట సాయుధ వీరుడు దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం మందుల విద్యాసాగర్‌కురుమ, కురుమ యువ చైతన్య సమితి కమిటీ, కురుమ యువ చైతన్య ఎల్బినగర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పోల్కం ప్రశాంత్‌ముదిరాజ్ హాజరై దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమరయ్య పోరాటం అందరికీ ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో దామా రాకేష్‌యాదవ్, ఎడ్ల అమరేశ్వర్‌ముదిరాజ్, సాయికిరణ్, ఆకుల వెంకటేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి

: హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ చేస్తున్న దత్తాత్రేయ

మన్సూరాబాద్, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:
దొడ్డి కొమురయ్య గొప్ప విప్లవ వీరుడు అని , ఆనాడు దొరలపై పోరాటం చేసిన గొప్ప మహనీయోడని, నేటి తరానికి ఆదర్శప్రాయుడని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. శుక్రవారం ఎల్బీనగర్ లో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని బండారు దత్తాత్రేయ ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షుడు కాలిన మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కొమరయ్య అని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమంలో బలహీన వర్గాల పాత్ర గొప్పదన్నారు. కొమరయ్య తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారన్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు న్యాయం జరిగినప్పుడే సామాజిక తెలంగాణ సాధ్యం అవుతుందన్నారు. అనంతరం మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కొమురయ్య తన ప్రాణాలను లెక్కచేయకుండా నిజాం నియంతృత్వ పాలనను ఎదిరించి పోరాడరని గుర్తు చేశారు. ఎల్బీనగర్ ఎం ఎల్ ఏ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కురుమ కులస్తులు రాజకీయంగా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేష్ కురుమ మాట్లాడుతూ కురుమలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, ఈశ్వరమ్మ యాదవ్, కొప్పుల నరసింహారెడ్డి, కొప్పుల విఠల్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలం శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మందుల విద్యాసాగర్, కర్రే శంకర్, మందుల సత్యం, నర్రి వెంకన్న, కలర్పుల్ యూత్ సభ్యులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక రంగం మార్పులపై అప్‌డేట్ కావాలి

-తీగల హరినాథ్‌రెడ్డి, తీగల అమర్‌నాథ్‌రెడ్డి

ఎక్స్‌పోలో విద్యార్థుల ప్రాజెక్ట్ ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న టికెఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ తీగల హరినాథ్‌రెడ్డి, ట్రెజరర్ తీగల అమర్‌నాథ్‌రెడ్డిలు

సరూర్‌నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కాలానికనుగుణంగా సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను గమనిస్తుండాలని టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ తీగల హరినాథ్‌రెడ్డి, ట్రెజరర్ తీగల అమర్‌నాథ్‌రెడ్డిలు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఒకటైన హైదరాబాద్ మీర్‌పేట్‌లోని టికెఆర్ ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో శుక్రవారం ప్రాజెక్ట్ ఎక్స్‌పో-2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన హరినాథ్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డిలు ప్రాజెక్ట్ ఎక్స్‌పోను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కాలేజీకి చెందిన విద్యార్థులు ప్రతిష్టాత్మకంగా ప్రదర్శించిన ప్రాజెక్ట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో దాదాపు 500 కంటే ఎక్కువ ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించిన విద్యార్థులందరినీ అభినందించారు. నేటి కాలంలో సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులపై విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలని వారు సూచించారు. ఇంజనీరింగ్ విద్యా బోధనలో ఘన చరిత్ర ఉన్న టికెఆర్ విద్యా సంస్థలు విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని వారు వెల్లడించారు. కాలేజీ యాజమాన్యం సహకారం, ప్రోత్సాహంతో విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఇంజనీరింగ్ విద్యలో ముందుకు సాగాలని వారు సూచించారు. అనంతరం ఉత్తమ ప్రాజెక్ట్‌లను రూపొందించి ప్రదర్శించిన విద్యార్థులకు కాలేజీ తరపున హరినాథ్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డిలు నగదు బహుమతులను అందజేశారు. విజయవంతంగా నిర్వహించిన ఈ ప్రాజెక్ ఎక్స్‌పో కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామస్వామి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గడ్డమీది లక్ష్మీనర్సింహారెడ్డి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ సునీత, పలువురు హెచ్ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పల్ కారిడార్ విషయంలో రాజకీయాలు తగదు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్‌కు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి పేరు పెట్టడంపై కావాలనే వివాదం చేస్తున్నారని, ఇది ఉప్పల్ ప్రజల భావోద్వేగాలపై జరుగుతున్న రాజకీయ కుట్ర అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కారిడార్ ఒక పేరు కాదు ఒక సేవా చరిత్ర కు నిలువెత్తు స్మారకం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు, సిఎం రేవంత్ రెడ్డితో చర్చించి రూ.150 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పనులు చేపడుతున్నామని, మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా, టిటిడి బోర్డు మెంబర్ పనిచేశారని తెలిపారు. బిజెపి మాజీ ఎమ్మెల్యే అర్థరహితంగా మాట్లాడటం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని, తనకు బిజెపిపై ద్వేషం లేదని, దేశానికి సేవ చేసిన అటల్ బిహారీ వాజపేయి పై పట్ల అపారమైన గౌరవం ఉందన్నారు. తాను ఎప్పుడూ అక్రమాలకు పాల్పడలేదని, కబ్జాలను ప్రోత్సహించలేదన్నారు. స్వంత నిధులతో అనేక పనులు చేయించారని తెలిపారు. కారిడార్ పేరు విషయంలో రాజకీయ రంగు వేయొద్దని, ప్రజల భావోద్వేగాలతో ఆటలు ఆడవద్దని హెచ్చరించారు. అధికారంలో లేకున్నా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి పాలన పారదర్శకం అనడానికి అవినీతి అధికారుల సస్పెన్షనే నిదర్శనం : అమరేందర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి: చిత్రంలో బోయపల్లి గోవర్థన్‌రెడ్డి, సామిడి గోపాల్‌రెడ్డి, వల్లపు సుభాన్ యాదవ్, పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, అమృతానాయుడు

సరూర్‌నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి పాలన పారదర్శకంగా జరుగుతుందనడానికి బడంగ్‌పేట్‌లో అవినీతికి పాల్పడిన అధికారులను ఏమాత్రం ఉపేక్షించకుండా ఏకంగా పది మందిపై వేటు వేయడమే నిదర్శనమని టిపిసిసి కార్యదర్శి, సీనియర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. బడంగ్‌పేట్‌లో జరిగిన అవినీతికి సంబంధించి పేరు ప్రస్తావించకుండా ఓ కాంగ్రెస్ నేత అని పత్రికల్లో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు శుక్రవారం గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్, బడంగ్‌పేట్ కాంగ్రెస్ ఇంఛార్జి బోయపల్లి గోవర్థన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడంగ్‌పేట్ మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుండి అవినీతిమయంగా మారిందనీ ఇల్లీగల్ లేఔట్లతో విచ్చలవిడిగా అక్రమాలు చేశారని అన్నారు. అయితే గత బిఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగినా ఎలాంటి చర్యలు తీసుకోలేదనీ అయితే సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం బడంగ్‌పేట్‌లో అవినీతికి పాల్పడిన పది మంది అధికారులపై వేటు వేయడం గమనార్హమని అన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్న దానిపై విచారణ జరిపిన ఎసిబి, విజిలెన్స్ నిజాయితీగా సమర్పించిన నివేదకలతోనే ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. అయితే కాంగ్రెస్ నేత అంటూ అవినీతి ఆరోపణలు పత్రికల్లో వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ అయినా బిఆర్ఎస్ అయినా బిజెపి అయినా..ఎవ్వరైనా సరే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందేనని అమరేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇక్కడ జరిగిన అవినీతికి, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన అన్నారు. టిపిసిసి ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్థన్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అమృతానాయుడు, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, పార్టీ నాయకులు బంగారి అశోక్, క్యారగారి శ్రీధర్, అంకంగారి వెంకటేష్‌గౌడ్, గడియాల కృష్ణ, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సామిడి చరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రభాకర్‌పై అనుచిత వ్యాఖ్యలకు బిజెపి నేతల నిరసన

రామంతాపూర్ ప్రధాన రహదారిలో ఆందోళన నిర్వహిస్తున్న బిజెపి డివిజన్ నేతలు

రామంతాపూర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : ఉప్పల్ కారిడార్ విషయంలో నేతల మధ్య రాజకీయ వివాదం నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల క్రితం ఉప్పల్, నారపల్లి కారిడార్‌కు మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి కారిడార్‌గా నామకరణం చేస్తూ జివో జారీ చేసింది. దీంతో స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సిఎం రేవంత్ రెడ్డి, ఇతర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. దీనిపై మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తన హయాంలో కారిడార్ నిర్మించారని, నిధులు తానే తెచ్చానని, కారిడార్‌కు మాజీ ప్రధాని వాజ్‌పేయి పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. దీంతో నేతల మధ్య రాజకీయ మాటల యుద్ధం నెలకొంది. తన సోదరుడు బండారి రాజిరెడ్డి సేవలను గుర్తించి ప్రభుత్వం పేరు పెట్టిందని, రాజకీయాలు చేయద్దని ప్రస్తుత ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌ను ఉద్దేశించి రాజకీయ విమర్శలు చేశారు. దీంతో ఇరుపార్టీల నేతలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యాలను ఖండిస్తూ బిజెపి నేతలు శుక్రవారం ఉప్పల్, రామంతాపూర్‌లో దిష్టిబొమ్మ దహనం చేశారు. రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రామంతపూర్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,బిజెపి సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్, ముత్తినేని జగదీష్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, వేముల సోమశేఖర్ గౌడ్, బండి పద్మ, గడ్డం సాయికిరణ్, కొంపల్లి ఉపేందర్, రవీందర్ రెడ్డి, రఘుపతి గౌడ్, గీత సాడినేని, దర్శనాల సుధాకర్, సంకూరి కుమారస్వామి, ఎల్లాచారి, చింతకింద ప్రవీణ్, వేముల వెంకన్న గౌడ్, నారాయణదాసు, తమ్మలి రవి, పలుగుల అంజయ్య పటేల్, మహేశ్వర్ రెడ్డి, కొండేరు స్రవంతి, సువర్ణ షిండే, ఇలిటం నరసింహారెడ్డి హరిబాబు, రమేష్, పర్వతాలు, శివ, జెట్టా ధీరాజ్, సురేష్, రాములు తదితరులు పాల్గొన్నారు. కారిడార్‌కు సంబంధం లేని వ్యక్తుల పేరు పెట్టారని ఆరోపించారు. అదే విధంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరిగే కృష్ణ, మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, గోంగూలూరి శ్రీనివాస్ శర్మ, దేవసాని బాలచందర్, రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, సతీష్, వర్కల రాజేందర్ గౌడ్, సింగారం కార్తీక్, బోరంపేట మురళి, బండి పద్మ, ఈదులకంటి నవీన్ గౌడ్, అజయ్ గుప్తా,దాసరి యాదగిరి, శ్రీరాం జ్యోతి, శామీర్ పేట చంద్రయ్య, పుప్పాల వెంకటేశ్వర్లు,తీ విద్యాసాగర్, రామరాజు యాదవ్, రాజేష్, పలుగుల యాదగిరి, వెంకటేశ్వరి,బకారం భద్రయ్యా, రాయల్ బాబు తదితరుల ఆధ్వర్యంలో ఉప్పల్‌లో ఆందోళన నిర్వహించారు.

అష్టలక్ష్మి దేవాలయం పాలకమండలి ప్రమాణస్వీకారం

ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న పాలకమండలి

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని అష్టలక్ష్మి దేవాలయం నూతన కమిటీ ఇటీవల ఎన్నికైన అనంతరం శుక్రవారం నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేసింది. అష్టలక్ష్మి దేవాలయం ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేసిన నూతన కమిటీ రెండు సంవత్సరాల పాటు పాలకవర్గంలో కొనసాగుతారు. చైర్మన్గా నాగమల్లి శ్రవణ్‌కుమార్, వైస్‌చైర్మన్‌గా వనం యాదయ్య, ప్రధానకార్యదర్శిగా మ్యాడం సుధాకర్‌గుప్తా, కోశాధికారిగా దాచేపల్లి శ్రీనివాస్, కార్యదర్శులుగా కొక్కొండ చంద్రశేఖర్, గోవింద్ శ్రీనివాస్, బిక్కుమల్ల ప్రవీణ్‌కుమార్ తదితరులు ప్రమాణ స్వీకారం చేసిన వారి లో ఉన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా దేవాల యం ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, మాజీ చైర్మన్లు బంధం దామోదర్, సోమా సురేష్‌కుమార్ హాజరయ్యారు.

సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం

కాలనీ వాసులతో మాట్లాడుతున్న సురేందర్‌యాదవ్

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: కాలనీలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తామని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ అజయ్‌నగర్ కాలనీలో సురేందర్‌యాదవ్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నివసిస్తున్న ప్రజలను కలుసుకొని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు, వీధిదీపాల సమస్యలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అందుకు స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఒత్తిడి తీసుకువస్తామన్నారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చొరవ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు,నాయకులు, పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహదం

టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకొలేకర్ శ్రీనివాస్

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చెకొలేకర్ శ్రీనివాస్, చిత్రంలో పున్ రెడ్డి కృష్ణారెడ్డి, పాండు యాదవ్ తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:
వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకొలేకర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ హైదరాబాద్ విభాగం అధ్యక్షుడు పున్ రెడ్డి కృష్ణారెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పాండు యాదవ్, మోహన్ రెడ్డి తదితరులు మూసారాంబాగ్ లక్ష్మీ నగర్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చెకొలేకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజానికి తమ వంతు సేవలు అందించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పేర్కొన్నారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. నిర్వాహకులు పున్ రెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవికాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పెన్షనర్లు, నాయకులు నరేందర్, స్థానికులు పాల్గొన్నారు.

ఉప్పల్ సర్కిల్‌కు భారీగా నిధులు మంజూరు : పరమేశ్వర్‌రెడ్డి



కాలనీ నేతలకు నిధుల మంజూరు పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :
ఉప్పల్ సర్కిల్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయినట్లు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కాలనీ వాసులకు నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఉప్పల్‌కు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. రామంతాపూర్ డివిజన్‌లోని సత్యానారాయణస్వామి ఆలయం నుంచి మార్కేండేయ స్వామి ఆలయం వదరకు బాక్స్ డ్రైన్ నిర్మాణం కోసం రూ.60 లక్షల నిధులు, రామంతాపూర్‌లోని భరత్‌నగర్ కమ్యూనిటీహాల్‌కు పెయింటింగ్, షెడ్ నిర్మాణం, ఫ్లోరింగ్, కంపౌండ్‌వాల్ నిర్మాణం, ఇతర మరమ్మతులకు రూ.20 లక్షల నిధులు, చిలుకానగర్ గుట్ట మీద కురుమ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు, చిలుకానగర్‌లోని వడ్డెర సంఘం భవనం గ్రౌండ్, మొదటి అంతస్తు నిర్మాణానికి రూ.34.25 లక్షల నిధులు, బీరప్పగడ్డలోని రామాలయం కమ్యూనిటీహాల్ బ్యాలన్స్ పనుల కోసం రూ.15.75 లక్షల నిధులు, ఉప్పల్ డివిజన్‌లోని శేషసాయినగర్‌లో అంతర్గత రహదారుల నిర్మాణానికి రూ.45 లక్షల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పలువురు కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం : రాగిడి లక్ష్మారెడ్డి

రామంతాపూర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బిఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

రామంతాపూర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : వేసవిలో పాదచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతాయని మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రామంతాపూర్ ప్రధాన రహదారిపై మధురా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గత 25 సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఉప్పల్ నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు.వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్‌లలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు లక్ష్మీనారాయణ, డా.బి.వి.చారి, సోమిరెడ్డి, రజితరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్యచంద్రులు ఉన్నంత వరకు దొడ్డి కొమురయ్య పేరు చిరస్థాయిగా ఉంటుంది : సిద్దాల బీరప్ప

కురుమ పెద్దలు, యువతతో కలిసి దొడ్డి కొమురయ్యకు నివాళులర్పించిన సిద్దాల లార్డ్స్ బీరప్ప

సరూర్‌నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ రైతాంగపోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చిరస్మరణీయులనీ ఆయన పేరు సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఉంటుందని జిల్లెలగూడ గ్రామానికి చెందిన మీర్‌పేట్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్, లార్డ్స్ గ్రూపు పాఠశాలల చైర్మన్ సిద్దాల లార్డ్స్ బీరప్ప కురుమఅన్నారు. జిహెచ్ఎంసిలోని 60వ డివిజన్ జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఉన్న దొడ్డి కొమురయ్య విగ్రహం వద్ద కురుమ సంఘం నాయకుడు సిద్దాల భరత్ కురుమ ఆధ్వర్యంలో కొమురయ్య 99వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లార్డ్స్ బీరప్ప కురుమతో పాటు భాగ్యనగర్ సొసైటీ మాజీ డైరెక్టర్ సిద్దాల ఆగమయ్య కురుమ, పాత గ్రామ పంచాయతీ మాజీ వార్డు మెంబర్లు సిద్దాల పెద్ద బీరప్ప కురుమ, సిద్దాల జంగయ్య కురుమ, నాయకులు సిద్దాల అంజయ్య కురుమ, సిద్దాల శ్రీశైలం కురుమ, సిద్దాల శ్రీనివాస్ కురుమ తదితరులు దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీరప్ప మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి సాయుధ పోరాటంలో తొలి అమరుడైన కొమురయ్య చరితార్థులయ్యారని అన్నారు. ఆయన చూపిన తెగువ, సాహసం, త్యాగం స్ఫూర్తిదాయకమనీ ఆయన చూపిన పోరాట మార్గంలో నడుస్తూ ఆశయాలను కొనసాగించాలని బీరప్ప పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు మల్లేష్ కురుమ, చినింగి బాలరాజ్ కురుమ, యాదగిరి కురుమ తదితరులు పాల్గొన్నారు.

హరీష్‌రావుకు ఘన స్వాగతం.. సన్మానం

సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో క్యాంపు కార్యాలయంలో హరీష్‌రావును సన్మానించిన కామేష్‌రెడ్డి

సరూర్‌నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోనున్న మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్‌రావుకు బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆమె సమక్షంలో మీర్‌పేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి తదితరులు శాలువాతో సన్మానించి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో సిద్దాల బీరప్ప, టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి షేర్ రమణ్, యువ నేతలు మాచర్ల అవినాశ్, కీసర పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దొబీ ఘాట్ వద్ద గుర్రపు డెక్కను తొలగించాలి

గుర్రపు డెక్కను గుట్టలుగా వేసిన దృశ్యం

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:
చెరువులో నుంచి తొలగించిన గుర్రపు డెక్కను గుట్టలుగా వేయడంతో దొమలు వ్యాప్తి చెందుతున్నాయని వెంటనే తొలగించాలని నాగోల్ రజక సంఘం మాజీ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. నాగోల్ చెరువులో ఉన్న గుర్రపు డెక్కాకు తొలగించి దొబీఘాట్ దారికి అడ్డంగా వేసి చేతులు దులుపుకున్నారని దీంతో దొబీఘాట్ వెళ్లి రావడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులో గుర్రపుడెక్కా పేరుకుపోవడం వల్ల విపరీతమైన దొమల బెడదా ఏర్పడిందని అయితే పూర్తిగా అక్కడి నుంచి తొలగించకపోవడం మరో సమస్యకు దారి తీసింది అన్నారు. ప్రధాన గేట్ ఎదురుగా రాకపోకలు అంతరాయం కలిగించే విధంగా వేయడంతో రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా ఉన్నందున వెంటనే ఆకును తొలగించాలన్నారు.

గుడ్ ఫ్రైడే సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో క్రిస్టియన్స్ వారు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ,క్రైస్తవ సహోదరులు ఫ్రాన్సిస్, బెండెక్, డిసిల్వ, ఆంటోనీ, బబ్బి,మూర్తి, హరిక్, హరి, భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నేతలు బాబు, సత్యనారాయణ బ్రహ్మయ్య, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.